

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326


రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 467 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 6 జూలై 2025 | వెల : 4/-



## చెక్కతో చేసిన సాధారణ కుర్చీలా చూడొద్దు

- మోదీ ఎమోషనల్ స్పీచ్.. ఈ కుర్చీ ప్రత్యేకత ఇదే!
- ఇది భారత్-ట్రినిడాడ్ అండ్ టొబాగో మధ్య ఉన్న స్నేహం, నమ్మకం, దృఢమైన ప్రజాస్వామ్య బంధానికి నిదర్శనం
- ఏళ్ల పాటు బ్రిటీష్ పాలనలో ఉన్న ట్రినిడాడ్ అండ్ టొబాగోకు 1962లో విముక్తి
- దీంతో ఈ దేశానికి 1968లో ఓ ప్రత్యేక బహుమతిని పంపించింది భారత ప్రభుత్వం.

# రండి.. కలిసికట్టుగా ముందుకు సాగుదాం



- పిల్లలు, మహిళల రక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది
- బాలికల సంరక్షణ కోసం తెలంగాణ 'భరోసా' ప్రాజెక్టును తీసుకొచ్చింది
- అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయి
- ఈ కేంద్రాల ద్వారా పోలీసు సహాయమే కాకుండా న్యాయపరమైన సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాయి
- ఎమ్‌సీఆర్‌హెచ్‌ఆర్‌డీలో బాలల లైంగిక వేధింపులు, రక్షణ అనే అంశంపై ఏర్పాటు చేసిన సదస్సులో సీఎం

హైదరాబాద్

వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్ అనే థీమ్‌తో తమ బాధను చెప్పుకోలేని వారికి రక్షణ కల్పించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్ర స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం చాలా అవసరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం ఎమ్‌సీఆర్‌హెచ్‌ఆర్‌డీలో బాలల లైంగిక వేధింపులు, రక్షణ అనే అంశంపై ఏర్పాటు చేసిన సదస్సులో సీఎం పాల్గొని ప్రసంగించారు. ఎంతో కీలకమైన అంశంపై సదస్సు నిర్వహిస్తున్న తెలంగాణ పోలీస్, ఇతర నిర్వాహకులను సీఎం అభినందించారు. ఇలాంటి నేరాలను నియంత్రించడమే కాకుండా బాల బాధితులకు చట్టపరమైన అన్ని రకాల రక్షణ కల్పించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. లైంగిక వేధింపుల నుంచి అన్ని రకాలుగా రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. పిల్లలు, మహిళల రక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. బాలికల సంరక్షణ కోసం తెలంగాణ 'భరోసా' ప్రాజెక్టును తీసుకొచ్చిందని.. అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయని వెల్లడించారు. ఈ కేంద్రాల ద్వారా పోలీసు సహాయమే కాకుండా న్యాయపరమైన సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భరోసా కేంద్రం ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని అన్నారు. కేసులను వేగవంతంగా పరిష్కరించడమే కాకుండా పిల్లలకు సంపూర్ణ రక్షణ, వారిలో విశ్వాసం, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడమే ఈ కేంద్రాల లక్ష్యమని - మిగతా3లో



## 20ఏళ్ల తర్వాత.. ఒకే వేదికపై ఠాక్రే సోదరులు

- 2005లో విడిపోయిన వీరు దాదాపు 20 ఏళ్ల తర్వాత తిరిగి కలుసుకోవడం మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం
- ఆంగ్ల మాధ్యమంలో చదువుకోవడం ద్వారా మన పిల్లలు సరైన విషయాలు నేర్చుకొనే అవకాశం లేకుండా పోతోంది
- ఇంగ్లీష్ మీడియంలో చదువుకున్నప్పటికీ తమ మాతృభాషలైన తెలుగు, తమిళం వంటి భాషల విషయంలో ఎంతో గర్వంగా ఉంటారు.

## మరో 30-40 ఏళ్లు జీవించాలని ఆశగా ఉంది

- టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా
- మరికొన్నేళ్లు ఆరోగ్యంగా జీవించగలననే దేవుని స్పష్టమైన సంకేతాలు తనకు అందుతున్నాయి
- బుద్ధుని బోధనల వ్యాప్తికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా
- ప్రస్తుతం తనకు 90 ఏళ్లు నిండటంతో 15వ దలైలామా ఎంపిక ప్రక్రియ కొనసాగుతుంది

# మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం



- గత ప్రభుత్వం మహిళా సమాఖ్యలను పట్టించుకోలేదు
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మహిళలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోంది
- ఇప్పటికే మహిళల అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు చేస్తున్నాం
- కోటి మంది మహిళలను కోటీశ్వరీమణులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోంది
- మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను గ్రౌండ్ లెవెల్లో తెలిసేలా కార్యక్రమాలు చేస్తున్నాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్

ఆర్టీసీలో 151 మండల మహిళా సంఘాల గ్రూప్‌లకు (అద్దె బస్సుల యజమానులకు) రూ.1.05 కోట్ల రూపాయల చెక్కును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క అందజేశారు. అనంతరం మహిళా రచయితలు, కవులు రాసిన మహాలక్ష్మి (మహిళా సాధికారత లో ప్రగతి చక్రాలు) పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. గత ప్రభుత్వం మహిళా సమాఖ్యలను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మహిళలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోందని.. ఇప్పటికే మహిళల అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. త్వరలో మరిన్ని కార్యక్రమాలు చేస్తామని వెల్లడించారు. అవకాశాలు ఉన్న ప్రతీ దగ్గర వ్యాపారం కోసం మహిళా సమాఖ్యలకు ఇస్తామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరీమణులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను గ్రౌండ్ లెవెల్లో తెలిసేలా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈనెల 10 నుంచి 16 వరకు రాష్ట్ర వ్యాప్తంగా - మిగతా3లో



## సీఎం రేవంత్ విసిరిన సవాల్ కేటీఆర్‌కు అర్థం కానట్టుంది

హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విసిరిన సవాల్ భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు అర్థం కానట్టుందని మంత్రి సీతక్క అన్నారు. అసెంబ్లీలో చర్చకు రావాలని సీఎం రేవంత్ రెడ్డి సీవాల్ విసిరింది కేటీఆర్‌కు కాదని.. కేసీఆర్‌కు అని స్పష్టం చేశారు. ప్రతిపక్ష నేత హోదా ఉన్న కేసీఆర్ చర్చకు రావాలన్నారు. భారత రాష్ట్ర సమితి ఇప్పటికే చచ్చిపోయిందని.. కేటీఆర్ నాయకత్వాన్ని ఆయన చెల్లెలే అంగీకరించడం లేదన్నారు. కేటీఆర్ తమ నాయకుడే కాదని ఆమె ఓ ఇంటర్వ్యూలో చెప్పారని సీతక్క పేర్కొన్నారు

# హాస్పిటల్ నుంచి కేసీఆర్ డిశ్చార్జ్



- 'రాష్ట్రంలో పంటలెట్ల ఉన్నయి? వానలు పడుతున్నాయా?
- నీళ్లు అందుతున్నాయా?'
- నీటి వాటాల సంగతి తేలుస్తా!
- పలకరించేందుకు వచ్చిన నేతలతో కేసీఆర్

హైదరాబాద్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ యశోద దవాఖాన నుంచి డిశ్చార్జ్ అయ్యారు. నందీనగర్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. రొటీన్ హెల్త్ చెకప్‌లో భాగంగా గురువారం సాయంత్రం (ఈ నెల 3న) కేసీఆర్ యశోదా హాస్పిటల్‌లో అడ్మిట్ అయ్యారు. బ్లడ్ షుగర్, సోడియం లెవెల్స్ మానిటర్ చేయడం కోసం ఒకటి, రెండు రోజులు హాస్పిటల్‌లో చేరాల్సిందిగా డాక్టర్లు సూచించారు. ఆరోగ్యపరంగా కేసీఆర్‌కు పెద్దగా ఇబ్బందులేమీ లేవని తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్షల అనంతరం శనివారం ఉదయం హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయ్యారు. 'కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయబద్ధమైన నీటి వాటాపై నేను త్వరలోనే స్పందిస్త.. ప్రజల - మిగతా3లో



## ట్రంప్ సుంకాలకు మోదీ తలొగ్గుతారు.. రాసి పెట్టుకోండి

- అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల విషయంలో భారత్ పటిష్ఠ విధానాలను కలిగిఉంది
- 90 రోజుల విరామం తర్వాత అది అమల్లోకి రాకుండా ఉండేందుకు వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి భారత్ ప్రయత్నిస్తోంది.
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు

# ప్రజలు ఆ రెండు పార్టీలకు బుద్ధి చెబుతారు

- ఆ రెండు పార్టీలపై తెలంగాణ బీజేపీ కొత్త బాస్ ఫైర్
- పార్టీ కోసం నేను చేసిన కృషికి దక్కిన గౌరవం ఇది
- నాకు ఇచ్చింది పదవి కాదు.. కార్యకర్తకు దక్కిన గౌరవం
- నలబై ఐదు లక్షల మంది కార్యకర్తలు ఉన్న పార్టీ బీజేపీ
- ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నిలబెట్టుకోలేదు
- బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు రైతులను, విద్యార్థులను, నిరుద్యోగులను, మహిళలను మోసం చేశాయి



హైదరాబాద్

'పార్టీ కోసం నేను చేసిన కృషికి దక్కిన గౌరవం ఇది. నాకు ఇచ్చింది పదవి కాదు.. కార్యకర్తకు దక్కిన గౌరవం. లక్షలాది మంది కార్యకర్తలకు దక్కిన గౌరవం ఇది' అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ తెలంగాణ అధ్యక్షుడిగా రామచందర్ రావు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నలబై ఐదు లక్షల మంది కార్యకర్తలు ఉన్న పార్టీ బీజేపీ అని తెలిపారు. ఎంతోమంది కార్యకర్తల త్యాగం ఉందన్నారు. దేశవ్యాప్తంగా 14 కోట్ల సభ్యత్వం ఉన్న పార్టీ బీజేపీ అని చెప్పుకొచ్చారు. ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని కాంగ్రెస్, - మిగతా3లో

# 20ఏళ్ల తర్వాత.. ఒకే వేదికపై ఠాక్రే సోదరులు

**ముంబయి:** విడిపోయిన అన్నదమ్ములు ఉద్ధవ్ ఠాక్రే రాజ్ ఠాక్రేలు దాదాపు 20 ఏళ్ల తర్వాత ఒకే వేదికను పంచుకున్నారు. మహారాష్ట్రలో త్రిభాషా విధానం అమలుకు సంబంధించిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడంతో ఇది ప్రతిపక్షాల విజయంగా పేర్కొంటూ.. నేడు ముంబయి వేదికగా 'వాయిస్ ఆఫ్ మరాఠీ' కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో శివసేన యూబీటీ నేత ఉద్ధవ్ ఠాక్రే, మహారాష్ట్ర నవ నిర్మాణ్ సేన నేత రాజ్ ఠాక్రేలు కుటుంబసమేతంగా పాల్గొన్నారు. ఛత్రపతి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 2005లో విడిపోయిన వీరు దాదాపు 20 ఏళ్ల తర్వాత తిరిగి కలుసుకోవడం మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామంగా మారనుంది. ఈ కార్యక్రమంలో రాజ్ ఠాక్రే మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఆంగ్ల మాధ్యమంలో చదువుకోవడం ద్వారా మన పిల్లలు సరైన విషయాలు నేర్చుకొనే అవకాశం లేకుండా పోతోందని మోదీ ప్రభుత్వం తప్పుడు ప్రచారాలు చేస్తోందని మండిపడ్డారు. దక్షిణ భారతదేశంలో ఎందరో సినీనటులు, రాజకీయ నాయకులు ఇంగ్లీష్ మీడియంలో చదువుకున్నప్పటికీ తమ మాతృభాషలైన తెలుగు, తమిళం వంటి భాషల విషయంలో ఎంతో గర్వంగా ఉంటారన్నారు. అలాగే మహారాష్ట్ర నేతలకు, ప్రజలకు కూడా తమ భాషపై అభిమానం ఉంటుందని పేర్కొన్నారు. తమకు హిందీ భాషపై వ్యతిరేకత ఎప్పుడూ లేదని రాజ్ అన్నారు. అయితే ఇతరులపై ఆ భాషను బలవంతంగా రుద్దాలని చూస్తే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు. తమ పూర్వీకులు మరాఠా సామ్రాజ్యాన్ని ఎన్ని ప్రాంతాలకు విస్తరించినప్పటికీ ఎప్పుడూ అక్కడి వారిపై



మరాఠీని బలవంతంగా రుద్దలేదని రాజ్ పేర్కొన్నారు. కానీ కేంద్రప్రభుత్వం మాత్రం ఇతర రాష్ట్రాలపై త్రిభాషా సూత్రాన్ని ప్రయోగించాలని ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. ఇప్పటికీ దేశంలోని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు, ఇతర హైకోర్టులలో అన్ని ఉత్తర్వులు ఆంగ్లభాషలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలోనూ లేని ఈ విధానాన్ని మహారాష్ట్రపై రుద్దాలని చూస్తే.. ఏం జరుగుతుందో ఇప్పటికైనా కేంద్రం తెలుసుకోవాలని హెచ్చరించారు. తమను ఒకచోట చేర్చడం ఎవరికీ సాధ్యం కాలేదని.. చివరికి బాల్ ఠాక్రే సైతం చేయలేకపోయిన పనిని.. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ రాష్ట్రానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవడం ద్వారా చేశారని రాజ్ ఠాక్రే అన్నారు. అనుకోకుండానే ఆయన తమని ఒకే వేదిక పైకి తీసుకువచ్చారని అన్నారు. ఇకపై రాష్ట్ర ఐక్యత విషయంలో తాము ఎప్పటికీ ఒక్కటిగా ఉంటామని పేర్కొన్నారు.

# ట్రంప్ సుంకాలకు మోదీ తలొగ్గుతారు.. రాసి పెట్టుకోండి

**ఇంటర్నెట్ డెస్క్:** మూడు నెలల క్రితం భారత్‌పై 26 శాతం సుంకాలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. 90 రోజుల విరామం తర్వాత అది అమల్లోకి రాకుండా ఉండేందుకు వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి భారత్ ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గుండెలు బాదుకోవడం తప్ప చేసేదేమీ ఉండదని రాహుల్ పేర్కొన్నారు. ట్రంప్ సుంకాలకు ప్రధాని మోదీ తలొగ్గుతారని.. తన మాటలు నమ్మకపోతే రాసిపెట్టుకోవాలని వ్యాఖ్యానించారు. అమెరికా పరస్పర సుంకాల సస్పెన్షన్ జులై 9న ముగియనున్నందున, ఆ గడువుకు ముందే చర్చలు పూర్తి చేయాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల విషయంలో భారత్ పటిష్ఠ విధానాలను కలిగిఉందని స్పష్టం చేశారు. గడువు ఆధారంగా కీలకమైన వాణిజ్య ఒప్పందాలను ఖరారు చేసుకునేందుకు దేశం ఎప్పుడూ తొందరపడదని అన్నారు. రెండు వర్గాలకు లాభదాయకంగా ఉంటేనే అంగీకరిస్తుందన్నారు.



**నవ భారత్‌కు ఆకాశమూ హద్దు కాదు**

అమెరికాతో కుదుర్చుకోనున్న ఒప్పందంలో భాగంగా భారత్ కొన్ని కీలక రంగాల్లో సుంకాల నుంచి అగ్రరాజ్యాన్ని సడలింపు కోరుతోంది. ఇందులో టెక్స్‌టైల్స్, రత్నాలు, ఆభరణాలు, దుస్తులు, ప్లాస్టిక్స్, రసాయనాలు, రొయ్యలు, నూనె గింజలు, ద్రాక్ష, అరటిపండ్లు వంటివి ఉన్నాయి. మరోవైపు అమెరికా కొన్ని పారిశ్రామిక వస్తువులు, ఆటోమొబైల్స్ (ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు), వైన్స్, పెట్రో కెమికల్ ఉత్పత్తులు, పాడి ఉత్పత్తులు రంగాల్లో సుంకాల సడలింపు కోరుతోంది. అయితే ఈ సడలింపులను ఆమోదిస్తే, మన దేశంలో రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన ఉంది. ఇది రాజకీయంగా సున్నిత అంశమైనందున, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకం మినహాయింపులకు భారత్ ససేమిరా అంటోంది. వాణిజ్య చర్చల నిమిత్తం ఇటీవల అమెరికా వెళ్లిన భారత బృందం తిరిగివచ్చింది. దీంతో అమెరికా-భారత్ మధ్య ఈనెల 9లోగా మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# విపత్తు మిగిల్చిన విషాదం..!

# పాపం అనాథగా ఆ చిట్టితల్లి..

ప్రకృతి వైపరీత్యాలు ఎవ్వరికి ఎలాంటి విషాదాన్ని ఇస్తుందో చెప్పలేం. అమాంతం ఉప్పెనలా విరుచుకపడే ఆ విలయం మిగిల్చే బాధ మాటలకందనిది. అందుకు సంబంధించి ఎన్నో ఉదంతాలను చూశాం. అలానే ఇటీవల కురిసిన భారీ వర్షాలు హిమచల్ ప్రదేశాన్ని ఎంతలా అతలా కుతలం చేశాయో తెలిసిందే. అయితే దాని కారణంగా అనాథగా మారిన ఓ చిట్టితల్లి ఉదంతం ఒకటి తాజాగా వెలుగులోకి వచ్చింది. ఇంతకీ ఆ చిన్నారి ఎలా బతికి బట్టగట్టకలిగిందంటే.. అసలేం జరిగిందంటే..ఎడతెరపిలేని వర్షాలకు వరదలు సంభవించి హిమచల్‌ప్రదేశ్ అతలాకుతలమైన సంగతి తెలిసింది. ఈ ప్రకృతి వైరిత్యం కారణంగా భారీగా ఆస్తి, జన నష్టం జరిగింది. అయితే ఈ దుర్ఘటనలో హిమచల్ ప్రదేశ్‌లోని సిరాజ్ అనే ప్రాంతంలో ఓ కుటుంబం మొత్తం ఈ విపత్తుకు బలైపోయింది. ఆ కుటుంబానికి చెందిన 11 నెలల కూతురు ఒక్కత్తే బతికి బట్టగట్టగలిగింది. ఈ విపత్తు కారణంగా ఒరిగిపోయిన చెట్లు, భవనాల శిథిలాలను తొలగిస్తున్న రెస్క్యూ సిబ్బందికి ఆ చిన్నారి లభించడం విశేషం. ఎడతెరిపిలేని వర్షాల కారణంగా వచ్చిన వరదలకు ఆ చిన్నారి ఇల్లు తుడిచిపెట్టుకుపోయింది. ఈ ఘటనలో ఆమె తల్లి, తండ్రి, నానమ్మ చనిపోగా, ఆ చిన్నారి ఒక్కత్తే అనాథగా మిగిలిపోయింది. ఇవేమి ఆ చిన్నారికి తెలియక అమాయకంగా అందరిని చూస్తున్న తీరు అందరిని కలచివేస్తోంది. శిథిలంగా మారిన ఆ ఇల్లు పర్వాడ గ్రామానికి చెందని రమేష్ ఇల్లుగా గుర్తించారు. ఆ ఇల్లు డ్రెయిన్ సమీపంలో ఉండటంతో, జూన్ 30న కురిసిన వర్షాలకు నీటి ఉద్ధృతి ఎక్కువై కొట్టుకుపోయింది.



అయితే దీనిని ముందుగానే గమనించి రమేష్ కూతురిని ఇంటిలోపల పడుకోబెట్టి, తన భార్య తల్లితో కలిసి ఇంటి వెనకకు వెళ్లాడు. అంతే ఆ వరద ప్రవాహంలో ముగ్గురు కొట్టుకుపోయారు. ఐతే చిన్నారి ఇంటిలోనే ఉండటంతో సురక్షితంగా శిథిలాల కింద బిక్కుబిక్కుమంటూ ఏడుస్తూ ఉందని చెబుతున్నారు అధికారులు. ఆ చిన్నారి పేరు నిఖితగా గుర్తించారు. అయితే రెస్క్యూ సిబ్బంది ఆ చిన్నారి తండ్రి మృతదేహాన్ని వెలికితీశారు కానీ తల్లి, భార్య మృతదేహాలు మాత్రం కానరాలేదు. అందుకోసం ముమ్మరంగా గాలించేందుకు రెస్క్యూ బృందాలు రంగంలోకి దిగినట్లు వెల్లడించారు అధికారులు. ప్రస్తుతం ఆ చిన్నారి మేనత్త తారాదేవి సంరక్షణలో ఉన్నట్లు తెలిపారు. ఈ హృదయవిదారక ఘటన గురించి నెట్టింట వైరల్ అవ్వడంతో ఆ చిన్నారిని దత్తత తీసుకుంటామంటూ సోషల్ మీడియాలో పెద్దఎత్తున అభ్యర్థనలు రావడం విశేషం. విత్తుల సహాయ నిర్వహణ అధికారి స్మృతికా నేగి ఆ చిన్నారి నికితా బాధ్యతను తాను తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రస్తుతం ఆ చిన్నారి తన మేనత్త పర్యవేక్షణలో ఉందని తెలిపారు. కాగా, ఈ హిమచల్‌ప్రదేశ్ వర్ష బీభత్సానికి సుమారు 700 కోట్ల మేర ఆస్తి నష్టం తోపాటు 69 మంది దాక మృత్యువాత పడ్డారు.

## చెక్కతో చేసిన సాధారణ కుర్చీలా చూడొద్దు



ట్రినిడాడ్ అండ్ టొబాగో పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ ఎమోషనల్ అయ్యారు. అక్కడి పార్లమెంట్‌కు హాజరైన మోదీ.. ఇరు దేశాల మధ్య అనుబంధం గురించి మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. ట్రినిడాడ్ అండ్ టొబాగోతో భారత్‌కు ఉన్న అనుబంధం, చారిత్రాత్మక సంబంధాల గురించి ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రసంగం మధ్యలో స్పీకర్ చెయిర్ గురించి ప్రస్తావించారు మోదీ. దీన్ని చెక్కతో చేసిన సాధారణ కుర్చీలా చూడొద్దని.. ఇది భారత్-ట్రినిడాడ్ అండ్ టొబాగో మధ్య ఉన్న స్నేహం, నమ్మకం, దృఢమైన ప్రజాస్వామ్య బంధానికి నిదర్శనమని తెలిపారు. ప్రధాని ప్రస్తావనతో అసలు ఈ కుర్చీకి ఉన్న చరిత్ర ఏంటో కనుక్కునేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తున్నారు. మరి.. చెయిర్ హిస్టరీ ఏంటో ఇప్పుడు చూద్దాం..

**ఇందిర హయాంలోనే..**

ఏళ్ల పాటు బ్రిటీష్ పాలనలో ఉన్న ట్రినిడాడ్ అండ్ టొబాగోకు 1962లో విముక్తి లభించింది. దీంతో ఈ దేశానికి 1968లో ఓ ప్రత్యేక బహుమతిని పంపించింది భారత ప్రభుత్వం. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ.. పార్లమెంట్‌లో స్పీకర్ కూర్చునేందుకు ఓ ప్రత్యేక కుర్చీని తయారు చేయించి ట్రినిడాడ్ అండ్ టొబాగోకు గిఫ్ట్‌గా పంపించారు. ఫిబ్రవరి 8వ తేదీ, 1968న భారత హైకమిషనర్ మునీలాల్ ఈ కుర్చీని అక్కడి ప్రభుత్వానికి అందజేశారు. ఇరు దేశాల మధ్య బంధం మరింత బలపడేందుకు ఇది దోహదపడింది. అలాంటి కుర్చీని, ట్రినిడాడ్‌తో భారత్‌కు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ తాజాగా ఎమోషనల్ అయ్యారు మోదీ.

**180 ఏళ్ల కిందే..**

ట్రినిడాడ్ అండ్ టొబాగోకు 180 ఏళ్ల కిందే భారతీయులు వచ్చారని ప్రధాని మోదీ తెలిపారు. సుదూర ప్రయాణాలు చేస్తూ, సముద్రాలు దాటి ఇండియన్స్ ఇక్కడికి చేరుకున్నారని చెప్పుకొచ్చారు. కరీబియన్ నేలతో తమకు గట్టి అనుబంధం ఏర్పడిందని, ఇక్కడివారితో భారతీయులు చాలా బాగా కలసిపోయారని పేర్కొన్నారు. రాజకీయాల దగ్గర నుంచి కవిత్వం, క్రికెట్, వ్యాపారం వరకు.. ప్రతి విభాగంలో భారతీయులు భాగస్వాములు అవుతూ కీలకపాత్ర పోషిస్తున్నారని మెచ్చుకున్నారు మోదీ.

## మరో 30-40 ఏళ్లు జీవించాలని ఆశగా ఉంది



**ఇంటర్నెట్ డెస్క్:** టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా వారసుడి ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని..ఆయన ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన తన మనసులోని మరో విషయాన్ని బయటపెట్టారు. జులై 6న తన 90వ పుట్టిన రోజు వేడుక నిర్వహించుకోనున్న నేపథ్యంలో.. ఆయన అనుచరులు దలైలామా దీర్ఘాయుష్షు కోసం పలు ప్రార్థనలు నిర్వహించారు. అందులోభాగంగా టిబెట్ బౌద్ధమత గురువు మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేస్తూ మరో 30-40 ఏళ్లు జీవించాలని ఉందనే తన ఆకాంక్షను వ్యక్తంచేశారు. మరికొన్నేళ్లు ఆరోగ్యంగా జీవించగలననే దేవుని స్పష్టమైన సంకేతాలు తనకు అందుతున్నాయన్నారు. బుద్ధుని బోధనల వ్యాప్తికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. గతంలోనూ దలైలామా తన ఆయుష్షు గురించి మాట్లాడుతూ..తాను 110 ఏళ్లు జీవిస్తానని ఓ కల వచ్చినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం తనకు 90 ఏళ్లు నిండటంతో 15వ దలైలామా ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని.. దానిని నిర్వహించే అధికారం గాడెన్ ఫోడ్రోంగ్ ట్రస్ట్‌కు మాత్రమే ఉందని ఇటీవల టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా తేల్చిచెప్పారు. ఈమేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. 2011 సెప్టెంబర్ 24నే తాను టిబెట్ బౌద్ధ మత పెద్దలు, నాయకులు, ఇతర సంస్థలతో భేటీ నిర్వహించి.. తన వారసుడి ఎంపిక కొనసాగించాలా..?అనే అంశంపై అభిప్రాయాలు కోరినట్లు పేర్కొన్నారు. దీనికి అన్నివర్గాల నుంచి సానుకూల స్పందనలు వచ్చాయన్నారు. ఈ విషయంలో జోక్యం చేసుకొనే అధికారం ఎవరికీ లేదని చైనాను ఉద్దేశించి అన్నారు. కాగా.. టిబెట్‌పై పట్టు కోసం భవిష్యత్తులో దలైలామా స్థానాన్ని కబ్జా చేయాలని చైనా భావిస్తోంది. ఆ స్థానం ఎంపికలో పంచయిన్ లామా పాత్ర చాలా కీలకం. టిబెట్‌లోనే ఉండిపోయిన పంచయిన్ లామా 1989లో అనుమానాస్పద స్థితిలో మరణించారు. ఆయనపై విష ప్రయోగం చేశారంటారు. పంచయిన్ లామా వారసుడిగా ఎంపికైన బాలుడిని తన అధీనంలో ఉంచుకొన్నట్లు కొన్నేళ్ల కిందట బీజింగ్ ప్రకటించింది. ఈ ఎత్తుగడలను గ్రహించిన దలైలామా తన పునర్జన్మ టిబెట్ బయట కూడా జరగొచ్చని ప్రకటించారు. దీంతోపాటు వారసుడిని (పునర్జన్మ పొందిన బాలుడిని) ఎంపిక చేసే ప్రక్రియ కూడా తమదేనని తేల్చిచెప్పారు.

## ఆయన ప్రజలను చంపుతూనే ఉంటారు

## పుతిన్ తీరుపై ట్రంప్ అసహనం



ఇంటర్నెట్‌డెస్క్: ఉక్రెయిన్‌పై రష్యాతో యుద్ధ విరమణ చేయించడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నానాతంటాలు పడుతున్నారు. ఆ దిశగా ఎలాంటి పురోగతి లేకపోవడంతో అసహనం వ్యక్తంచేస్తోన్న ఆయన.. రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై పరుష వ్యాఖ్యలు చేశారు అలాగే మాస్కోపై మరిన్ని ఆంక్షలు ఉండొచ్చని బెదిరింపులకు పాల్పడ్డారు. "ఆయన (పుతిన్) అంతే. మనుషులను చంపుతూనే ఉండాలని కోరుకుంటున్నారు. అది ఏమాత్రం మంచిదికాదు" అని మీడియా ఎదుట ఆగ్రహం వ్యక్తంచేశారు అమెరికా కాలమానం ప్రకారం గురువారం ఉదయం 10 గంటలకు ఉక్రెయిన్ యుద్ధం తదితర అశాలపై పుతిన్-ట్రంప్ సుమారు గంటసేపు చర్చలు జరిపారు. ఇంత చేసినా వారు ఏ నిర్ణయానికి రాలేదు. ఈ విషయాన్ని స్వయంగా ట్రంప్ ఆ తర్వాత అంగీకరించారు. ఈ విషయంపై జర్నలిస్టులతో ఆయన చెబుతూనే.. "మేము ఈ రోజు ఎటువంటి పురోగతి సాధించలేదు. ఫోన్‌కాల్‌లో సుదీర్ఘంగా మాట్లాడుకొన్నాం. ఇరాన్ విషయం సహా పలు అంశాలపై మాట్లాడుకొన్నాం. మీకు తెలుసు కదా ఉక్రెయిన్ అంశం చర్చకు వచ్చింది. ఆ విషయంలో నేను ఏమాత్రం సంతృప్తిగా లేను. ఏమాత్రం పురోగతి సాధించలేదు" అని ట్రంప్ నిరాశ వ్యక్తంచేశారు. యుద్ధంలో రష్యా ఓడితే అమెరికా మాపై దృష్టి పెడుతుంది: చైనా భయాన్ని నిక్కచ్చిగా చెప్పేసిన విదేశాంగ మంత్రి

ఆ అంశంపై పుతిన్ సహాయకుడు యూరీ ఉష్కోవ్ మాట్లాడుతూ ఇరువురు నాయకులు సూటిగా చర్చించుకొన్నారు. తక్షణమే కాల్పుల విరమణ చేపట్టాలని ట్రంప్ సూచించినా.. పుతిన్ మాత్రం తిరస్కరించారు. ఈ యుద్ధానికి కారణమైన అంశాల్లో రష్యా లక్ష్యాలను సాధించడానికి కట్టుబడి ఉన్నట్లు తేల్చిచెప్పారు. అదే సమయంలో దౌత్య మార్గంలో అంతిమంగా పరిష్కరించుకొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. యుద్ధ విరమణ కోసం ట్రంప్-పుతిన్ చర్చించుకోవడం ఇది ఆరోసారి. ఉక్రెయిన్‌పై కఠిన వైఖరితో వ్యవహరిస్తోన్న రష్యా.. అమెరికా అధ్యక్షుడితో సమావేశం ముగిసిన కొద్దిసేపటికే ఉక్రెయిన్ రాజధాని కీవ్ సహా 13 ప్రదేశాలను లక్ష్యంగా చేసుకొని భారీ దాడులు జరిపిన సంగతి తెలిసిందే.

# సంక్షేమ పథకాలు గురించి సంపూర్ణ అవగాహనను కల్పించాలి





**రాష్ట్ర ఎస్సీ,ఎస్టి కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**కామారెడ్డి,జూలై 05(సూర్యరేఖ)** శనివారం ఐడిఓసిలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఎస్సీ,ఎస్టీ ల్యాండ్,అట్రాసిటీస్ కేసులపై తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల,తెగల కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కమిషన్ సభ్యులు, అధికారులు ఎస్సి ఎస్టీ సంఘాల సభ్యులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు మొదటగా జిల్లాలో నమోదైన కేసులకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు అవసరమైన కేసుల వివరాల నివేధికను అందించాలని పోలీస్ అధికారులను కోరారు. జూలై నెలాఖరు లోగా పెండింగ్ లో ఎస్సి,ఎస్టీలకు సంబంధించిన కేసులను పరిష్కరించాలని,ప్రతినెల చివరి వారంలో సివిల్ రైట్స్ డెను,ప్రతి మూడు నెలలకు ఒకసారి డివిఎంసి సమావేశాన్ని నిర్వహించి ఎస్సి,ఎస్టీల సమస్యలను పరిష్కరించడంతో పాటు, విదేశివద్య,రాజీవ్ యువశక్తి వంటి పథకాలను గురించి తెలియజేయండంతో పాటు చట్టాలు మరియు సంక్షేమ పథకాలను గురించి వివరిస్తూ ఎస్సి,ఎస్టీలను చైతన్య పరచాలన్నారు. సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను గ్రామంలోని చావడి, గ్రామపంచాయితి లేదా ప్రధాన కేంద్రంలో అన్ని కులాలను బాగస్వాములను చేసి శాఖపరమైన అధికారులు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని,ఈ కార్యక్రమానికి తప్పకుండా తాహసిల్దార్,ఎస్ఐ,జిల్లా అట్రాసిటీ కమిటీ సభ్యులు హాజరు కావాలని సూచించారు. జిల్లాలో కొత్త డిస్టిక్ విజిలెన్స్అండ్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసినందుకు మరియు జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి 30 గుంటల స్థలాన్ని కేటాయించినందుకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో బెస్ట్అవలేబుల్ స్కూళ్లకు సంబంధించి నిధుల అమలులో జాప్యం లేకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని,స్కూల్ లలో విద్యార్థులకు స్కూల్ యూనిఫాం బుక్స్ అందించడంలో ఆలస్యం కాకుండా పిల్లలకు ఎలాంటి బేషజాలు లేకుండా చూడడంతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.జిల్లాలో ఉన్న 3 బెస్ట్ అవలేబ్ స్కూల్స్ ను జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో విజిట్ చేసి ఆయా స్కూల్లో యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటు చేసి పరిష్కారానికి తగు ఆదేశాలను జారీ చేయాలని తెలిపారు.ఎస్సీ,ఎస్టి సబ్ ప్లాన్ నిధులను ఎస్సీ, ఎస్టీల ప్రాంతాల్లోనే ఉపయోగించాలని,కాంట్రాక్ట్ పనులలో ఎస్సీ ఎస్టీలకు వారి వాటాల ప్రకారం రిజర్వేషన్ అమలు చేయాలని ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో ఎస్సీ,ఎస్టీలకు వారి రిజర్వేషన్ ప్రకారం వాటా కల్పించాలని అన్నారు.ఎస్సీ,ఎస్టీల భూసమస్యలను భూభారతి చట్టం ద్వారా పరిష్కరించాలన్నారు.మానవసేవయే మాధవ సేవ అని..అధికారులకు సేవ చేసే అవకాశం ప్రభుత్వం కల్పించిందని జిల్లాలో ఉన్న 25% ఎస్సీ,ఎస్టీల అభివృద్ధికి అధికారులు చొరవ చూపాలని అన్నారు.కామారెడ్డి దేవునిపల్లిలో నడిపిస్తున్న లింగంపేట సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల స్కూల్ ను లింగంపేటలోనే నిర్వహించేందుకు అనువైన ప్రైవేట్ బిల్డింగును తాత్కాలికంగా చూడాలని,అదేవిధంగా లింగంపేటలో శాశ్వత గురుకుల భవనం నిర్మాణానికి స్థలాన్ని సేకరించాలని ప్రభుత్వం నుండి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు.సదాశివ్ నగర్ మండలం లింగంపల్లి,భికునూరు మండలం పెద్దలింగారెడ్డి గ్రామాల్లో గల దళితుల భూముల సమస్యలను పరిష్కరించి వారి భూముల అభివృద్ధికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా బోర్లను వేయించాలని అన్నారు.ఎల్లారెడ్డి లో ఉన్న సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రాథమిక సమస్యను ఆర్డిఓ ఆధ్వర్యంలో పరిశీలించి వాటితోపాటు ఆ విద్యాలయంలో ఉన్న ఇతర సమస్యలను కూడా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమానికి హాజరైన పలువురు పలు కేసులు, సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ మాట్లాడుతూ…ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు చర్యలు చేపడతామని అన్నారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ను విసిట్ చేసి విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపడతామన్నారు.ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులలో బాధితులకు మరింత వేగంగా పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని,ఎస్సీ,ఎస్టీల నిధులు సరిగా వినియోగ మయ్యేలా చూస్తామని, భూభారతి యాక్ట్ ద్వారా ఎస్సీ,ఎస్టీ అసైన్డ్ భూముల వివాదాలకు పరిష్కరిస్తామని,ఇందిరమ్మ ఇండ్లలో ఎస్సీ ఎస్టీ వారికి తగిన ప్రాధాన్యం అమలయ్యేలా చూస్తామని,వానాకాలం సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా అన్ని గ్రామాలు మున్సిపాలిటీలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రజేష్ చంద్ర, జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి,ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు,నీలాదేవి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్,రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ విక్టర్,ఆర్డీవో జ్యోతి, డీఎస్పీలు,ఆయాశాఖల జిల్లా అధికారులు, ఎస్సి,ఎస్టి సంఘాల ప్రతినిదులు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల విజయమే ఉద్యాన విశ్వవిద్యాలయం విజయం







**చీఫ్ పర్సనల్ ఆఫీసర్ సౌత్ సెంట్రల్ రైల్వే ఎస్ రమణారెడ్డి**

**రాజేంద్రనగర్,జులై05(సూర్యరేఖ)** విద్యార్థుల విజయమే ఉద్యాన విశ్వవిద్యాలయం విజయమని చీఫ్ పర్సనల్ ఆఫీసర్ సౌత్ సెంట్రల్ రైల్వే ఎస్ రమణారెడ్డి అన్నారు.శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాలలో కాలేజ్ యాన్యువల్ డే ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ…కెరియర్ను ముందుగా ఎంచుకోవాలని,దానికనుగుణంగా కృషి చేయాలని పేర్కొన్నారు.విద్యార్థులు చదువుతోపాటు అన్ని విభాగాలలో నిష్ణాతులవ్వాలని వివరించారు. ముఖ్యంగా సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఒక్కో అవకాశాన్ని అందిపుచ్చుకుంటూ ముందడుగు వేయాలని తెలిపారు.ప్రధానంగా మనకు మనమే ప్రోత్సహించుకుంటూ ప్రోత్సహించుకుంటూ ముందడుగు వేయాలని వివరించారు.ఉద్యాన విశ్వవిద్యాలయ డీన్ ఆఫ్ హార్టికల్చర్,డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ జె చీనా విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ..సరైన ప్రణాళికలతో నిరంతర కృషితో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు అని తెలిపారు.ముఖ్యంగా విద్యార్థుల విజయమే విశ్వవిద్యాలయం విజయంగా పేర్కొనవచ్చు అని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులు సొంత ప్రణాళికలు,సరైన సమయపాలన తో ముందడుగు వేయాలని పేర్కొన్నారు.ముఖ్యంగా పర్సనాలిటీ డెవలప్మెంట్ ను పెంపొందించుకోవాలని అనునిత్యం సరైన సాధనతో కృషి చేస్తే జీవితంలో అనుకున్నది సాధించవచ్చు అని వివరించారు. ముఖ్యంగా విద్యార్థుల అభివృద్ధికి విశ్వవిద్యాలయం ఎల్లవేళలా తోడ్పడుతుందని వారికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తుందని పేర్కొన్నారు.ప్రధానంగా విద్యార్థులు భవిష్యత్తులో జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్,సీనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ సివిల్స్,గ్రూప్స్,బ్యాంక్స్ తదితర ఉద్యోగాలకు అవసరైన శిక్షణా కార్యక్రమాన్ని ఆన్లైన్ మరియు ఆఫ్లైన్లలో త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. విద్యార్థుల మంచి భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయం అహర్నిశలు పాటుపడుతుందని వారి ఉన్నతని ఎల్లవేళలా కాంక్షించే విశ్వవిద్యాలయ అధికారులు ఉన్నారని తెలిపారు. ముఖ్యంగా మీ విజయం మిమ్మల్ని గుర్తింపునిస్తుందని తెలిపారు.కళాశాల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వివిధ ఆటలు సాంస్కృతిక, లిటరరీ విభాగాలలో పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విజేతలు అయిన విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్ బహుమతులు,ప్రశంసా పత్రాలను అందజేశారు. ఆ తర్వాత విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జె. శంకరయ్య,డీన్ ఆఫ్ హార్టికల్చర్ డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ జే చీనా,కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రశాంత్ ఎస్.రమణారెడ్డి ఐఆర్పిఎస్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ సౌత్ సెంట్రల్ రైల్వే శంకరయ్య,డాక్టర్ కళాధర్ బాబు,అశ్విన్ కుమార్ డాక్టర్ శ్రీనివాస్,డాక్టర్ నాగ హర్షిత సిఎన్ఆర్ సంతోషిని,మానస,మమత లావణ్య,డాక్టర్ జెన్నీ,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ దీపారాణి,అనిల్ రెడ్డి,శ్రీరాములు,ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీధర్ రెడ్డి,శ్రీనాథ్,వేణుగోపాల్ రామకృష్ణ రజిత అశోక్ పూజ కృష్ణవేణి బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## .దుర్గమ్మబస్తీలో కుక్కల బెడద నివారించాలని వినతి...

**- అధికారులు లేక మున్సిపాలిటీ కుర్చీకి ఫిర్యాదు..**

**- పట్టించుకోకపోతే 300 మందితో మున్సిపాలిటీనీ ముట్టడిస్తాం..**



**రామాయంపేట,జులై05(సూర్య రేఖ)** కుక్కల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని,రామాయంపేట తొమ్మిదో వార్డువాసులు శనివారం మున్సిపాలిటీలో తమ బాదను వెల్లబోసుకున్నారు.ఈ సందర్భంగా బసన్నపల్లి మల్లేశం మాట్లాడుతూ..దుర్గమ్మ బస్తీలో కుక్కలు,కోతులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.బస్తీలో బసన్నపల్లి లక్ష్మీ అనే ఓ మహిళపై నెల రోజుల్లో రెండుసార్లు దాడీ చేసి కరిచాయని తెలిపారు. వీధుల్లో కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతుండడంతో,పిల్లల్ని బయటికి పంపే పరిస్థితి లేకుండా పోయిందన్నారు.స్కూలుకి వెళ్లిన పిల్లలకు,ఇంటికి వచ్చే సమయంలో ఎక్కడైనా చిన్న కాటు వేస్తే,పిల్లలు ఇంట్లో చెప్పుక పోతే ప్రాణాలు పోయే పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంటుందన్నారు. ఉత్తరప్రదేశ్ లో ఓ కబడి ఆటగాడికి చిన్న కుక్క కాటుకు ప్రాణాలు పోయిన పరిస్థితిని గుర్తు చేశారు.మున్సిపల్ అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన,మున్సిపల్ అధికారులు ఆ వైపు కనీసం ఆలోచించే పరిస్థితి కూడా లేదన్నారు.మున్సిపాలిటీ సమావేశానికి వచ్చిన ఆర్డిఓ అధికారి దృష్టికి తీసుకుపోయిన,పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.ఇప్పటికైనా రామయంపేట పట్టణంలో,దుర్గమ్మ బస్తీలో కుక్కలు,కోతుల బెడద నివారణకు చర్యలు తీసుకోకపోతే,300 మందితో మున్సిపాలిటీ ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు పోచమ్మల పోచయ్య,పుట్టి శ్రీనివాస్,ఎర్రగొల్ల మహేష్,పోచమ్మల మహేష్,ఎర్రగొళ్ల ప్రశాంత్ పుట్టి సందీప్,డీజే రాజుతో పాటు పలువురు ఉన్నారు.

**అధికారులు లేక కాలీ కుర్చీకి ఫిర్యాదు**

కుక్కల బెడద నివారించాలని ఫిర్యాదు చేయడం కోసం మున్సిపాలిటీకి వెళ్లిన దుర్గమ్మ బస్తీ వాసులకు,అక్కడ ఖాళీ కుర్చీలో దర్శనమిచ్చాయి. సమయం ఉదయం 11 గంటలు దాటిన,మున్సిపాలిటీ కమిషనర్ గాని మేనేజర్ గానీ అందుబాటులో లేరు. దీంతో కాళీ కుర్చికి తమ ఫిర్యాదును అందజేశారు.ఇప్పటికే రామయంపేట పట్టణంలో అపరిశుభ్రత వల్ల దోమల బెడద పెరిగిందని,గొల్లిపర్తి లో మూడు డెంగ్యూ కేసులు నమోదైన అధికారులకు చీమకుట్టినట్టైనా లేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి.

## ఐటిఐ కళాశాలపై చర్యలేవి..

**అర్హత లేకపోయినా ఐటిఐ కళాశాలలో ఉద్యోగాలు ఎలా.?**

**ప్రైవేటు సిబ్బంది ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించిన ప్రిన్సిపాల్ మౌనం ఎందుకు.?**

**ప్రిన్సిపాల్ మౌనంపై ఉన్నతాధికారుల చర్యలలో ఆలస్యం ఎందుకు.?**

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,జులై 03 (సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా ఓమండల కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో అవకతవకలు జరుగుతున్నట్లు ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లిన చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తుంది.ఆ కళాశాలలోని ప్రిన్సిపాల్,ఓ కంప్యూటర్ ఆపరేటర్ తమ ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తూ ప్రభుత్వం ఐటిఐ కళాశాల విద్యార్థుల అవసరాల నిమిత్తం సరఫరా చేసిన విలువైన వస్తువులను తన సొంత అవసరాలకు వాడుకుంటున్న విషయం ఓదిన పత్రిక ద్వారా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలకు సాగిస్తుంది.ఓ పత్రిక విలేకరి ఉన్నత అధికారిని వివరణ కోరగా కళాశాలలోని వస్తువులను తన సొంత అవసరాలకు అధికారులు ఉపయోగించుకోరాదని చెప్పిన ఉన్నతాధికారి ఇక్కడ పనిచేస్తున్న కాంట్రాక్ట్ బేసిక్ కంప్యూటర్ ఆపరేటర్,ప్రిన్సిపాల్ తమ ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్న ఉన్నతాధికారులు విచారించి అవకతవకలకు పాల్పడుతున్న కంప్యూటర్ ఆపరేటర్,ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవడంలో ఎందుకు వెనకాడుతున్నారని అనుమానాలకు తావిస్తోంది.ఇప్పటికైనా ఉన్న అధికారులు ఆ కళాశాలలో జరుగుతున్న అవకతవకలపై విచారించి అవకతవకలకు పాల్పడినటువంటి అధికారులు,కాంట్రాక్టు బేసిక్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.అర్హత లేని వారిని నియమించి విద్యార్థులకు బోధన చేయిస్తున్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక్కడి సమస్యలన్నీటిపై ఉన్నతాధికారులు విచారించాలని ఐటిఐ కళాశాలలో విద్యార్థులకు న్యాయం చేకూర్చాలని పలువురు కోరుతున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వేగంగా గ్రౌండింగ్ ప్రారంభించాలి

**వనపర్తి** : ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి రెండవ దశలో పథకానికి ఎంపికై మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు వేగంగా గ్రౌండింగ్ ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం కలెక్టర్ తన ఛాంబర్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతికి సంబంధించి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల యాదయ్య తో కలిసి హౌసింగ్ అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంళ్లకు సంబంధించి రెండవ దశలో పథకానికి ఎంపికై మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు వేగంగా గ్రౌండింగ్ ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇంటిని ఎంత త్వరగా పూర్తి చేస్తే అంతే త్వరగా బిల్లులు రావడం జరుగుతుందని లబ్ధిదారులకు తెలియజేయాలన్నారు. లక్ష్యానికి అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఒక్కో మండలం వారీగా కేటాయించిన లక్ష్యం, లబ్ధిదారుల నిర్ధారణ, మంజూరీలు తెలిపిన వాటిలో ఎన్ని ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం అయ్యాయి, అవి ఏ దశలో ఉన్నాయి, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ అధికారులను ఆరా తీశారు. లబ్ధిదారులకు గృహ నిర్మాణం కొరకు మన ఇసుక వాహనం ద్వారా ఉచితంగా ఇసుక పొందడానికి అవగాహన కల్పించాలన్నారు. మన ఇసుక వాహనం ద్వారా ఇసుక అందించే విషయంపై సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని మైనింగ్ శాఖ సూచించారు. సమావేశంలో హౌసింగ్ అధికారులు విఠోబా, ఏఈలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఐహెచ్ ఆర్ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్త ఎన్నిక





**శివంపేట,జులై05(సూర్య రేఖ)** మెదక్ జిల్లా తూప్రాన్ గ్రామంలో జరిగిన మెదక్ జిల్లాకు సంబంధించి ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ 2025 సమావేశంలో శివంపేట మండలంలోని దొంతి గ్రామానికి చెందిన చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా తెలంగాణ స్టేట్ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నుకున్నందుకుగాను కొంగరి అనిల్ కుమార్ నేషనల్ ప్రెసిడెంట్ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్,పుచ్చల రాంబాబు నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ చిగుళ్ళపల్లి శ్రీనివాస్ గుప్తాను ఘనంగా శాలువాతో సత్కరించి సన్మానం చేసి హ్యూమన్ రైట్స్ గురించి వివిధ అంశాలు తెలియజేయడం జరిగింది.అట్టడుగు వర్గాలకు ఏ విధంగా హ్యూమన్ రైట్స్ తరపున లాభాలు చేకూర్చాలో తెలియజేశారు.చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా ఇకపై బీద ప్రజలకు మన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ తరపున సహాయ సహకారాలు అందజేయాలని కోరుకున్నారు.ఈ సందర్భంగా చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ..తనపై నమ్మకంతో ఈ పదవిని ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పేద ప్రజలకు నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.అదేవిధంగా దొంతి గ్రామానికి చెందిన బొడ్డు సుధాకర్ తూప్రాన్ గ్రామంలో జరిగిన సమావేశంలో నర్సాపూర్ నియోజకవర్గం అధ్యక్షునిగా ఎన్నుకొని శాలువాతో సత్కరించడం జరిగింది.ఇందులో తూప్రాన్ ఎంపీడీవో సతీష్ పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ముఖ్య ఉద్దేశంగా అంతర్జాతీయ సహకార సంఘం దినోత్సవం





**శివంపేట,జూన్ 05(సూర్యరేఖ)** శివంపేట మండలంలోని ప్రాథమిక సహకార సంఘం శివ్వంపేట కార్యాలయంలో అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా శివంపేట్ మండల పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి జెండా ఆవిష్కరణ చేసి,ప్రాథమిక సహకార సంఘం ప్రాంగణంలో చెట్లను నాటినారు.సహకార సంస్థల అభివృద్ధి గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో వాటి పాత్రపై మాట్లాడిన ఆవుల రాజిరెడ్డి ,రైతులు,ఉపాధి కార్మికుల సంక్షేమానికి సహకార వ్యవస్థ దోహదపడుతుందన్నారు.ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ... రైతులకు ఎల్లవేళలా సహకారం అందిస్తూ రైతు సంక్షేమానికి సహకార సంఘం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శివంపేట మండల సహకార సంఘం చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి,శివంపేట ఎస్ఐ మధుకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,సీఈఓ మధుయాదవ్, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి సుధీర్ రెడ్డి,కమల, తిరుపతి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు కేరాఫ్ అడ్రస్ గా కాసిపేట వైద్యాలయం..

## బీజేపీ కాసిపేట మండల అధ్యక్షుడు సూరం సంపత్ కుమార్



**కాసిపేట,జూలై 05(సూర్యరేఖ)** కాసిపేట పీహెచ్‌సీ(ఆసుపత్రి)లో దుర్భరమైన పరిస్థితి నెలకొందని,జనారోగ్యాన్ని కాపాడాల్సిన వైద్యాలయం ప్రమాదాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిందని బీజేపీ కాసిపేట మండల అధ్యక్షుడు సూరం సంపత్ కుమార్ ఆరోపించారు.శనివారం ఆసుపత్రిని సందర్శించి పరిసరాలను పరిశీలించిన అనంతరం సంపత్ మాట్లాడుతూ...కాసిపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)పరిస్థితి చూస్తే ఆపత్కాలంలో ఉన్న పేషెంట్లకు ప్రమాదకర ప్రాంతంలా అనిపిస్తోందని ఎద్దేవ చేశారు.వర్షాకాలం నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో జ్వరాలు,వైరల్ ఇన్ఫెక్షన్లు,డెంగ్యూ వంటి వ్యాధులు విజృంభిస్తున్న వేళ,ప్రజలకు అత్యవసర వైద్యసేవలు అందించాల్సిన ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు తమ ప్రాథమిక బాధ్యతను నిర్వర్తించడంలో పూర్తిగా విఫలమవుతున్నాయని ఆరోపించారు. ఆసుపత్రి అనగానే శుభ్రత, నిస్సారత,భద్రత గుర్తుకు రావాలని కానీ ఇక్కడ మాత్రం దానికి పూర్తి విరుద్ధంగా ఆసుపత్రి ప్రాంగణం మురికి నీరు,చెత్తచెదారాలతో నిండిపోయి దోమలు,పాములు స్వేచ్ఛగా తిరిగే స్థితికి చేరిందని ఆరోపించారు.టాయిలెట్లు పూర్తిగా నిరుపయోగంగా మారాయని ఆసుపత్రి మొత్తం అపరిశుభ్రత దృశ్యాలే కనిపిస్తున్నాయని రోగులు ఒక వైద్యంపై ఆధారపడేందుకు ఆసుపత్రికి వచ్చి ఇంకొక వ్యాధిలో పడే పరిస్థితి నెలకొందన్నారు.ఒకవైపు వైద్యుల గైర్హాజరు,ఔషధాల కొరతతో స్థానికుల పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారిందని, విధుల్లో ఉండాల్సిన మెడికల్ ఆఫీసర్ అప్పుడప్పుడు మాత్రమే డ్యూటీకి వస్తున్నట్టు సమాచారం ఉందని దీంతో రోగులు గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తోందని,అత్యవసర వైద్యం కోసం వచ్చిన వారు కూడా నిరుత్సాహంతో వెనుదిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదకరంగా మారిన పీహెచ్‌సీ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని,ఆసుపత్రి ఆవరణంలోని పిచ్చి మొక్కలు, గడ్డిని తొలగించి పరిశుభ్రతా చర్యలు ముమ్మరం చేయాలని,ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్న పరిస్థితి అని తక్షణమే సంబంధిత వైద్యాధికారులు, మండల అధికారులు తక్షణం జోక్యం చేసుకుని తక్షణ చర్యలు చేపట్టాలని స్థానిక నాయకులు కోరారు.

## యువత క్రీడల వైపు మళ్లాలి..

**డ్రగ్స్ వైపు కాదు**

**సీఐ వెంకట రాజాగౌడ్..**



**రామాయంపేట,జులై05(సూర్య రేఖ)** యువత డ్రగ్స్‌కు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని,క్రీడల వైపు మళ్లాలని రామాయంపేట సీఐ వెంకట రాజాగౌడ్ అన్నారు.రామాయంపేట మండల కేంద్రంలోని కళాశాల మైదానంలో శనివారం నాడు యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ క్రికెట్ కప్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఐ వెంకట రాజాగౌడ్ మాట్లాడుతూ..యువతే దేశ భవిష్యత్తని,వారిని డ్రగ్స్ బారి నుండి రక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.యువతను క్రీడల వైపు ప్రోత్సహించడానికి,క్రీడల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు.క్రీడలతో మానసిక ఉల్లాసమే కాకుండా,ఆరోగ్యవంతమైన జీవితాన్ని కొనసాగించవచ్చని అన్నారు. రామాయంపేటతో కామారెడ్డి జిల్లా బస్వాపూర్ జట్ల మధ్య జరిగిన ఈ టోర్నీని 'గ్రేస్ బాల్ తో ప్రారంభించారు.మొత్తం ఐదు మ్యాచ్‌ల సిరీస్‌గా ఈ టోర్నీ కొనసాగనుంది.మొదటి మ్యాచ్‌లో బస్వాపూర్‌పై రామాయంపేట జట్టు ఆరు పరుగుల తేడాతో విజయం సాధించింది.ఈ మ్యాచ్‌కు ఫయీం 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును సీఐ వెంకట రాజాగౌడ్ చేతుల మీదుగా అందుకున్నాడు.ఈ కార్యక్రమంలో రామాయంపేట ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షులు బసన్నపల్లి మల్లేశం ఉమామహేశ్వర్,రామ్ కి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం చేసిన సంఘ సేవకుడు పుట్టి సందీప్..



**రామాయంపేట,జూలై05(సూర్య రేఖ)** రామాయంపేట పట్టణంలో ఆరవ వార్డుకు చెందిన పరుపుగల్ల బాల్ చంద్రం గత 15 రోజుల క్రితం అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్లగా చికిత్స చేసుకోవడం జరిగింది.దాని తర్వాత కుడి కాలికి చిన్నగాయం కావడం వల్ల అది క్రమ క్రమంగా ఇన్ఫెక్షన్ వ్యాప్తించి అతనికి మధుమేహం ఉండడం వల్ల కుడికాలు పూర్తిగా చెడిపోవడం జరిగింది.దీనికి వైద్యం నిమిత్తం కుడికాలు తీసివేయడం జరిగింది.తానే ఇంటికి పెద్దదిక్కై కుటుంబ భారాన్ని పోషిస్తున్న తాను ఈ సంఘటన వల్ల అతను తీవ్రంగా కృషించిపోయాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానిక ప్రముఖ సంఘ సేవకుడు పుట్టి సందీప్ తన తల్లి కీర్తిశేషులు పుట్టి బాలమణి జ్ఞాపకార్థంగా బాధిత కుటుంబానికి వెళ్లి పరామర్శించి వారికి రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు.అలాగే స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు తో మాట్లాడి అతనికి వికలాంగుల పెన్షన్ కావచ్చు అలాగే వికలాంగులకు సంబంధించిన పరికరాలను అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.బాధిత కుటుంబానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని వారికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు కస్తూరి వంశీ,తుజాల సుధీర్ గౌడ్, తమ్మల నాగరాజు,పిట్ల పరుశురాం,కస్తూరి నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతోనే అత్తాపూర్ డివిజన్ అభివృద్ధి ..

**అత్తాపూర్ డివిజన్ అభివృద్ధికి కృషి..**

**అత్తాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ గొంది ప్రవీణ్ రెడ్డి**



**రాజేంద్రనగర్,జులై05 (సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గంను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని అత్తాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ గొంది ప్రవీణ్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ చొరవతో అత్తాపూర్ డివిజన్లోని తేజస్వినగర్లో మెమొరీ చర్చ్ వెళ్లే దారిలో ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో సీసీ రోడ్లు వేయడం జరిగినది. ప్రణాళికబద్దంగా కాలనీవాసుల సమస్యలు పరిష్కారం చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ చొరవతోనే డివిజన్ అభివృద్ధి చెందుతుందని వెల్లడించారు.అయితే ఇంతకుముందు ఎప్పుడు కూడా కాలనీ అభివృద్ధిని ఇతరులు ఎవరూ పట్టించుకున్న దాఖలాలు లేవని, ఎమ్మెల్యే గెలిచిన తర్వాతే కాలనీ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్నదని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఆఫీసర్స్ నాగేందర్ గౌడ్,ఈఈ,రాజేష్ ఏఈ,రాజేంద్రనగర్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకుశాల మహేష్,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎస్.రవీందర్ కుమార్,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పుప్పాల కృష్ణమూర్తి,వర్కింగ్ ప్రెసిడెంట్ సులిగే మహేందర్ రాజు రత్నం,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జూలై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి





**నాలుగు లేబర్ కోడ్లపై ఐఎఫ్ టియు,జాతీయ కమిటీ ప్రచురించిన బుక్ లెట్,కార్మికుల సమక్షంలో విడుదల..**

**బెల్లంపల్లి,జూలై 05(సూర్యరేఖ)** మోడీ ప్రభుత్వం కార్మికుల ప్రయోజనాలకు తోడ్పడుతున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో కార్మికుల మెడకు ఉరితాడు బిగించేలా నాలుగు లేబర్ కోడ్లనుతీసుకు వచ్చిందన్నారు.ఇవి పారిశ్రామిక వేత్తలు,కార్పొరేట్ సంస్థలకు,కార్మిక వర్గాన్ని తాకట్టు పెట్టి కట్టు బానిసలుగా చేసేందుకు ఉద్దేశించబడినదన్నారు.నాలుగు లేబర్ కోడ్ల రద్దు చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాలను నిలిపి వేయాలని,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అసంఘటిత కార్మికులకు నెలకు కనీసం వేతనం రూ.26 వేలు చెల్లించాలని,తదితర చట్టబద్ధ హక్కులు సౌకర్యాలను అమలు చేయాలని,తదితర 17 డిమాండ్లతో జులై 9న సార్వత్రిక సమ్మెకు జాతీయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని అన్ని విభాగాల కార్మికులు సమ్మెలో భాగస్వామ్యం కావాలని కోరారు. బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వేంటనే రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, పరిశ్రమలను పరిరక్షిస్తామని కార్మిక వర్గానికి ఎన్నో హామీలు ఇచ్చారని,అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలన్నీ అమలు చేయకపోగా కోట్లాది ఉద్యోగాలను తొలగించారన్నారు.ప్రజల సొమ్ముతో ఏర్పాటు చేయబడిన రైల్వే,ఇన్సూరెన్స్ పోర్టులు తదితర ప్రభుత్వ రంగ సంస్థల అన్నింటిని కారుచౌకగా తన మిత్రులైన అంబానీ ఆదానీలకు అమ్మి వేస్తున్నారన్నారు.ఎన్నో పోరాటాలు త్యాగాలతో సాధించిన 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానములో నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందన్నారు. దేశంలో 80 శాతం ఉన్న కార్మిక వర్గాన్ని పారిశ్రామిక వేతలకు కార్పొరేట్ సంస్థల వద్ద కట్టు బానిసలుగా మార్చే కుట్రలకు ఒడిగట్టిందన్నారు.నాలుగు లేబర్ కోడుల రద్దు, దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ పరిశ్రమల రక్షణ ఉద్యోగ భద్రత,వేతనాల పెరుగుదల ఉపాధి దేశ ప్రయోజనాల కోసం కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తున్న మోడీ పాలనకు వ్యతిరేకంగా జరుగుతున్న సమ్మెలో బొగ్గు గని కార్మికులు,కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎంఎస్.ఫిట్ కార్యదర్శి.శేఖర్,,టీజీ ఎల్ బికే ఎస్.రాష్ట్ర అధ్యక్షులు ఎండి.చాంద్ పాషా,టిఎన్ టి యుసి రాష్ట్ర కార్యదర్శి.టి.మణిరామ్ సింగ్, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం,రాష్ట్ర, వర్కింగ్ ప్రెసిడెంట్, నీరటి రాజన్న,ఎస్ జికేఎస్ రాష్ట్ర కన్వీనర్ ఏ.మహేందర్,టియుసిఐ,జిల్లా కన్వీనర్ గోగర్ల శంకర్,నాయకులు,టిఎన్ టియుసి, నాయకులు మేకల,రాజన్న,,హెచ్ఎంఎస్ నాయకులు నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సంఘ సంస్కర్త..





**బాబు జగ్జీవన్ రావ్ విగ్రహావిష్కరణ..**
**ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,జూలై 05(సూర్యరేఖ)** బాబు జగ్జీవన్ రావ్ గొప్ప సంఘ సంస్కర్త అని ఉప్పల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి కొనియాడారు. హబ్సిగూడ చౌరస్తాలో స్వాతంత్ర సమరయోధులు మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మందముల పరమేశ్వర్ రెడ్డి,హబ్సిగూడ డివిజన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి,హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గన్నారం విజయ్ కుమార్ తో కలిసి విగ్రహ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా మందముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ స్వతంత్ర సమరయోధుడిగా సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలు అందించారని గుర్తు చేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి బాబూ డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ చేసిన సేవలు ప్రజల స్మృతిలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల్లో వెలుగులు నింపడానికి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఎంతో కృషి చేశారన్నారు. పరిపాలనా దక్షత,ప్రజల పట్ల ఎనలేని ప్రేమ నిస్వార్థ సేవలతో తిరుగులేని నాయకుడిగా గుర్తింపు పొందారని,ఉప ప్రధానిగా భారత దేశానికి విశేష సేవలు అందించారని తెలిపారు. స్వాతంత్రోద్యమం,సామాజిక సంస్కరణోద్యమా లు కన్న ముద్దు బిడ్డ డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ అని కీర్తించారు.సామాజిక సంస్కరణోద్యమాల్లో జగ్జీవన్‌రామ్ విశిష్టమైన స్థానాన్ని పదిల పరుచుకున్నారన్నారు. ప్రజలందరూ బాబూజీ అని ప్రేమగా పిలుచుకునే బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సంగ్రామంతో పాటు తదనంతరం ఏర్పడిన ప్రభుత్వాలలో మంత్రిగా పనిచేసి ఉత్తమ పరిపాలనదక్షుడిగా ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. ప్రధానంగా దేశంలోని షెడ్యూలు కులాలు, అనగారిన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. నేటితరం యువతరానికి ప్రజాప్రతినిధులకు జగ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడని అన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు చింతల బాబు,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎస్సి.సెల్ నాయకులు హెచ్.ఆర్.మోహన్ డివిజన్ ప్రధాన-కార్యదర్శి ధర్మేంద్ర నాయక్ (ధర్మా)ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్,హబ్సిగూడ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసునాయక్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజన్న ధర్మారాజు రాజు,సాయి కిరణ్,విశాల్,ఎండీ.జవీధ సాయి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ..



**నిజాంపేట,జులై05(సూర్యరేఖ)** అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా శనివారం నిజాంపేట కల్వకుంట,గ్రామాలలోని సొసైటీ కార్యాలయల వద్ద సొసైటీ చైర్మన్లు అందే కొండల్ రెడ్డి,బాపురెడ్డి,ల ఆధ్వర్యంలో జెండాలను ఆవిష్కరించి చెట్ల మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రాష్ట్రంలో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే సొసైటీల ద్వారానే మేలు జరుగుతుందన్నారు. బ్యాంకులలో లోన్ కావాలని తిరిగితే బ్యాంకు అధికారుల సహకారం అంతంత మాత్రాన్నే ఉందని సొసైటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేయాలని కోరారు.రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని రైతే రాజులని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కల్వకుంట నిజాంపేట సొసైటీ డైరెక్టర్లు అబ్దుల్ అజీజ్,కాస రాజేశం,రేణుక,మైపాల్,బజార్ శ్రీనివాస్ గౌడ్, దుర్గయ్య,సుధాకర్ రెడ్డి,నారాగౌడ్, సీఈఓలు గోపాల్ రెడ్డి శోభారాణి,కంప్యూటర్ ఆపరేటర్లు,రమేష్,మైపాల్,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న తాజ్ బాబా సేవా సమితి..







**బెల్లంపల్లి,జులై 05(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణ కేంద్రంలోని తాజ్ బాబా సేవా సమితి ఆధ్వర్యంలో యాచకునికి సవరం,బట్టలు తొడిగించి అన్నం పెట్టడం జరిగింది.తనంతరం తాజ్ బాబా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఉస్మాన్ మాట్లాడుతూ...దాదాపు మూడు నెలల నుంచి ఒక యాచకుడు రోడ్డుపై దుర్వాసనతో తిరుగుతుండడం గమనించిన ఉస్మాన్ వెంటనే స్పందించి ఆ యాచకునికి క్షవరం చేయించి దుస్తులు ధరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రోషన్ ఉమెన్,క్రిష్ రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి జీవన యోజన పథకం కింద 2 లక్షలచెక్కు అందజేత..



**నిజాంపేట,జులై5(సూర్యరేఖ)** మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన సౌడ బాల్ రాజ్,గత నాలుగు నెలల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది.మృతుడు స్థానిక తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమాయోజన పథకానికి అర్హుడు కావడంతో బ్యాంక్ సిబ్బంది శనివారం మృతిని భార్య మాదవి,కి ప్రమాద బీమా రెండు లక్షల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ మురళీకృష్ణ మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న బీమా పథకాలను ఖాతాదారులు సద్వినియం చేసుకోవాలి,ఇటువంటి ప్రమాదాలు జరిగినప్పుడు బాధిత కుటుంబాలకు ఇట్టి పథకాలు భరోసా కల్పిస్తాయన్నారు.అనంతరం చెక్కు మంజూరుకు కృషి చేసిన తాజా మాజీ మండల కోఆప్షన్ మెంబర్ మహమ్మద్ గౌస్ కు,కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఎస్ఏ.రవి మనోహర్ అకౌంటెంట్ స్వాతి,ఫీల్డ్ ఆఫీసర్ నిఖిల్ వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంటలో భూవివాదం రైతు ఆత్మహత్యాయత్నం..



**నిజాంపేట,జూన్5(సూర్యరేఖ)** మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో శనివారం రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన చోటుచేసుకుంది.ఈ మేరకు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బుడిగె రామస్వామి (70)తన 3.5 ఎకరాల వ్యవసాయ భూమిని అతని బంధువు ఒకరు తన పేరు మీద మార్చుకోవడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు.దీంతో రామస్వామి పురుగుల మందు సేవించడం జరిగింది.స్థానికులు వెంటనే అతడిని సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అతడి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# జర్నలిస్టుల కుటుంబాలకు ఉచిత వైద్యశిబిరం




రాచకొండ సిపీ సుధీర్ బాబు

**ఉప్పల్,జూలై 05 (సూర్యరేఖ)** నిత్యం సమాచార సేకరణతో వృత్తిపరమైన ఒత్తిడిని ఎదుర్కొనే జర్నలిస్టులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు పేర్కొన్నారు.తాను గతంలో ఇచ్చిన హామీ మేరకు మేడ్చల్ జిల్లాలోని జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు త్వరలోనే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తానని ఆయన అన్నారు. శనివారం ఉప్పల్ ఎస్ విఎం గ్రాండ్ హోటల్ లో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ అనంతరం టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా కార్యదర్శి దొంతుల వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా జర్నలిస్టులు ఆయనను కలిశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జర్నలిస్టుల కుటుంబాల కు ఉచిత వైద్య శిబిరం నిర్వహించేందుకు తగిన ఏర్పాటు చేయాల్సిందిగా మల్కాజ్గిరి జోన్ డీసీపీ పద్మజారెడ్డిని కోరారు.వైద్య శిబిరంలో పాల్గొనద లచిన జర్నలిస్టులు,వారి కుటుంబ సభ్యులతో కూడిన ప్రజాభితాను సిద్ధం చేసి తనకు సమర్పించాలని ఆయన ఆయన కోరారు. డిసిపి పద్మజారెడ్డి మాట్లాడుతూ...సిపి సుధీర్ బాబు ఆదేశాల మేరకు త్వరలోనే జర్నలిస్టు కుటుంబాల కు మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా హెల్త్ కమిటీ సభ్యుడు కే.చంద్రమౌళి ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షుడు పల్లా మహేందర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు వడ్డేపల్లి కిషోర్,నరోత్తంరెడ్డి, శ్రీనివాస్ రావు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే అర్హత పద్మదేవేందర్ రెడ్డికి లేదు

**ఎమ్మెల్యేపై అనవసర ఆరోపణలు చేయడం మంచిది కాదు..**

**సర్పంచులు అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడడం బీఆర్ఎస్ పాపం..**

**శిలాఫలకాలు వేయడమే తప్ప పనులు ప్రారంభించని బీఆర్ఎస్..**

**టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు..**




**రామాయంపేట,జూలై 05 (సూర్యరేఖ)** మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్,కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల మాట్లాడే అర్హత బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డికి ఎంత మాత్రం లేదని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు అన్నారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...గతంలో ఎమ్మెల్యేగా ఉండి చేసిన అభివృద్ధి పనులు ఏమాత్రం లేకపోవడంతో పాటు తక్కువ సమయంలో అభివృద్ధి వేగవంతం చేస్తున్న ఎమ్మెల్యే రోహిత్ రావు పట్ల ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదు అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో శిలాఫలకాలు వేయడం,కొబ్బరికాయలు కొట్టడమే తప్ప ఎక్కడ కూడా పనులు ప్రారంభించిన ఘటనలు లేవన్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం 16 నెలలు కాలం ఎమ్మెల్యే రోహిత్ రావు ప్రత్యేక చొరవతో వేగంగా నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందన్నారు.ఇది జీర్ణించుకోలేక మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్రెడ్డి అనవసర ఆరోపణలు చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో 250 గ్రామపంచాయతీలు,రెండు మున్సిపాలిటీలు దేవాలయాలకు నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులను సైతం వారం రోజుల్లోకి ప్రారంభించిన ఘనత ఎమ్మెల్యే రోహిత్ రావుకు దక్కింది అన్నారు.పద్మదేవేందర్ రెడ్డి రామాయంపేట రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుండి అభివృద్ధి కుంటూపడిందని,కనీసం తన స్వగ్రామం కోనాపూర్ కూడా అభివృద్ధి నోచుకోని దుస్థితి దాపురించింది అన్నారు.రామాయంపేట రెవిన్యూ డివిజన్ ప్రకటించి ఆర్డిఓ కార్యాలయం సిబ్బంది నియమించకపోవడం కనీసం ఆర్డిఓ ఎవరు తెలియని పరిస్థితి అప్పటి బీఆర్ఎస్ చేసిన దౌర్భాగ్య పరిస్థితి అన్నారు.తూతు మంత్రంగా రెవిన్యూ డివిజన్ ప్రకటించి చేతులు దులుపుకోవడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.ఈ సమావేశంలో రమేష్ రెడ్డి,దేమే యాదగిరి దాకిస్వామి అల్లాడి వెంకట్, పోచముల అశ్విని శ్రీనివాస్,చిలుక గంగాధర్,పుట్టి సందీప్ చింతల స్వామి,చిలుక స్వామి,కె.విప్లవ్, బైరం కుమార్,గుడాల లింగం బైరం శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ సహకార సంఘుల దినోత్సవం వేడుకలు..



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 05(సూర్యరేఖ)** హైదరాబాద్ సబ్జీ మండి ప్రాంతంలో గల గంగపుత్ర సంఘం ప్రాంగణం వద్ద ప్రాథమిక మత్స్య సహకార సంఘం అధ్యక్షులు కట్ట లింగం, ప్ర.కార్యదర్శి మురారి రాంబాబు,ఉపాధ్యక్షులు మంగలి పల్లి బాల నరసింహ కోశాధి కారి చెర్కబాబు,ల పర్యవేక్షణలో అంతర్జాతీయ సహకార సంఘుల దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ గావించి ఘనంగా వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు దొర్తుల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి ఆనందేసి వేణుబాబు,గంగపుత్ర మహిళా సంఘం అధ్యక్షురాలు కుదుముల స్వాతి,ప్ర.కార్యదర్శిని బాధ లావణ్య,మత్స్య మహిళ పారిశ్రామిక సహకార సంఘం సబ్జీ మండి అధ్యక్షురాలు కుదుముల రేఖ ప్ర.కార్యదర్శి గుడుమణి విద్య,మత్స్య పారిశ్రామిక మార్కెటింగ్ సహకార సంఘం సబ్జీ మండి అధ్యక్షులు గుడుమని తిరుమలానంద,ప్ర.కార్యదర్శి కట్ట సుబ్రహ్మణ్యం,మత్స్య మహిళ పారిశ్రామిక మార్కెటింగ్ సహకార సంఘం జియాగూడ అధ్యక్షులు చెర్క రాజశ్రీ,ప్ర.కార్యదర్శి గూడబోయిన దీపిక,మత్స్య పారిశ్రామిక మార్కెటింగ్ సహకార సంఘం జియాగూడ అధ్యక్షులు చాట్ల శ్రీనివాస్,ప్ర.కార్యదర్శి పూస శ్రీనివాస్,వివిధ సంఘాల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## బీజేపీ నూతన రథసారధి రామచందర్ రావు సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ప్రభు పూజారి



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 05(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ప్రముఖ న్యాయవాది,ఏబీవీపీ సీనియర్ నాయకుడు,మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచందర్ రావు నియమితు లైన సందర్భంగా బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ సహ కార్యదర్శి ప్రభు పూజారి మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి..

నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్



**ఉప్పల్,జూలై 05 (సూర్యరేఖ)** పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ సూచించారు.నాచారం డివిజన్లోని పారిశుద్ధ్య కార్మికులకు (వ్యక్తిగత రక్షణ పరికరాలు) కిట్లు శనివారం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ వార్డు కార్యాలయంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలని,నిర్లక్ష్యం వహించవద్దని జిహెచ్ఎంసి అందజేసిన గ్లౌజులు, బూట్లు,తదితర రక్షణ కిట్లను తప్పనిసరిగా ఉపయోగించాలని తెలియజేశారు.ఆరోగ్య పరిరక్షణ కోసం అందజేసిన కిట్లను దుర్వి నియోగం చేయవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్,రామ్ చందర్,దాసరి కర్ణ,కట్ట బుచ్చన్నగౌడ్ మల్లికార్జున్ గౌడ్,యూసుఫ్ బాయ్,సుగుణాకర్ రావు,కెప్టెన్ కృష్ణ ఎస్ఎఫ్ ఏలు యాగ స్వామి,భూలక్ష్మి,రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వృద్ధుడి మృతి



**ఉప్పల్,జూలై05(సూర్య రేఖ):** గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.ఎస్సై మాధవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..ఉప్పల్ మహంకాళి దేవాలయం వద్ద గుర్తు తెలియని వృద్ధుడు 65-70 సంవత్సరాల మధ్య గల అపస్మారక స్థితిలో పడి ఉన్నాడని,స్థానికుల సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు చికిత్స నిమిత్తం 108 లో గాంధీ ఆసుపత్రికి తరలించారు.అయితే ఆ వృద్ధుడిని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు.మృతుని ఒంటిపై బ్రౌన్ కలర్ షర్ట్, బ్లాక్ కలర్,ప్యాంటు ధరించి ఉన్నాడని చూడడానికి బిక్షటన చేసుకుంటూ జీవనం సాగిస్తూన్నట్లు తెలుస్తుందని తెలిపారు.శరీరంపై ఎటువంటి గాయాలు లేవని పేర్కొన్నారు. మృతుడు అనారోగ్య కారణాలతో చనిపోయి ఉండవచ్చునని భావిస్తున్నారు.ఈ మేరకు ఉప్పల్ పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి సంబంధించిన బంధువులు గాని కుటుంబ సభ్యులు గాని స్నేహితులు గాని ఎవరైనా మృతుడిని గుర్తించినచో వచ్చి ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

సూర్య



# ఆరుతడి పంటలు వేసుకోవాలి





**రామాయంపేట,జూలై 05(సూర్యరేఖ)** రామయంపేట మండలం,గ్రామంలో కంది పంట వేసే విధానాన్ని ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...వరి పంట తర్వాత మళ్లీ వరి పంట వేయడం ద్వారా కాండం తోలుచు పురుగు,అగ్గి తెగులు బ్యాక్టీరియా ఎండు తెగులు, ఉల్లికోడు వంటి తెగుళ్లు మరియు పురుగులు సోకి వరి పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.అదేవిధంగా వీటిని నివారించడానికి పురుగుమందుల్ని తెగులు మందుల్ని ఎక్కువసార్లు పిచికారి చేయడం వల్ల వాతావరణ కాలుష్యము అదేవిధంగా నీటి,నేల కాలుష్యంతో పాటుగా పిచికారి చేసే రైతుల ఆరోగ్యంపై తీవ్ర దుష్ప్రభావం ఉన్న నేపథ్యంలో వ్యవసాయ శాఖ ద్వారా వరికి ప్రత్యమ్నయంగా ఆరుతడి పంటలు అయినటువంటి పప్పు జాతి పంటల సాగును ప్రోత్సహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా జాతీయ ఆహార భద్రతా పథకం కింద కంది విత్తనాలను అందజేసి ఆ రైతుల క్షేత్రంలో వేసేటువంటి విధానాన్ని స్వయంగా పరిశీలించడం జరిగింది.అదేవిధంగా విత్తనం దశ నుంచి పంటకోత వరకు వివిధ దశల్లో రైతుల క్షేత్రాలను సందర్శిస్తూ కంది పంటలో సాగులో చీడపీడల నివారణ పద్ధతుల గూర్చి రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఆరుతడి పంటల సాగు వల్ల రైతులకు తక్కువ పంట కాలంలో మంచి దిగుబడి వచ్చే అవకాశం ఉంది మరియు పంట మార్పిడి వల్ల చీడపీడల ప్రభావం తక్కువగా ఉంటుంది పంట మార్పిడి వల్ల నేలలో పంటకు మేలు చేసే సూక్ష్మజీవుల మరియు వానపాముల వృద్ధి చెంది పంటలు దిగుబడిలో కీలక పాత్ర పోషిస్తుంది ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రవీణ్ తో పాటుగా రైతులు పాల్గొన్నారు

# ఆషాడ మాసం బోనాల పండుగ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం





**డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు అధ్యక్షతన**
**పాల్గొన్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు,**
**వివిధ శాఖల అధికారులు**

**ఉప్పల్,జూలై 05(సూర్యరేఖ)** రానున్న బోనాల పండుగ,వరుసగా వచ్చే పండుగలను దృష్ట్యా ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో శనివారం సమీక్ష సమావేశం జరిగింది.ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు,వివిధ సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.శానిటేషన్,హైడ్రా,హార్టికల్చర్, ఎలక్ట్రికల్,రాంకీ సిబ్బంది ముఖ్యఅంశాలపై చర్చించారు.ముఖ్యంగా డివిజన్లో నెలకొన్న శానిటేషన్ సమస్యలపై సమగ్రంగా చర్చ జరిగింది.హార్టికల్చర్,ఎలక్ట్రికల్ విభాగాల మధ్య సమన్వయ లోపం ఉన్న విషయాన్ని గుర్తించి, త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మాన్సూన్ తరువాత కొత్తగా ఏర్పాటైన హైడ్రా టీమ్ విధి విధానాలపై చర్చ జరిగింది.బోనాల సందర్భంగా ప్రత్యేకించి ఆషాఢ మాసం నేపథ్యంలో వ్యాధుల వ్యాప్తి నివారణకు అవసరమైన జాగ్రత్తలపై డిప్యూటీ కమిషనర్ స్పష్టమైన మార్గనిర్దేశం చేశారు.ప్రతి ఒక్క ఎస్ఎఫ్ఐ జవాన్ తన విధులను క్రమబద్ధంగా నిర్వహించాలని, కట్టుబాటు లేకపోతే తక్షణమే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలక్ట్రికల్, హార్టికల్చర్ శాఖల మధ్య సమన్వయంతో పని జరిగేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో శానిటేషన్ డీ.ఈ.చందన, రామంతపూర్ ఎలక్ట్రికల్ ఏ.ఈ. లావణ్య హార్టికల్చర్ ఏ.ఈ.శ్రీనివాసచారి,హైడ్రా ఇంచార్జ్ వీరేంద్ర కుమార్, రాంకీ,సూపర్వైజర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి





## కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఉప్పల్ పారిశ్రామిక వాడలో బైక్ ర్యాలీ

**ఉప్పల్,జూలై 05 (సూర్యరేఖ)** జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం ఉప్పల్ పారిశ్రామిక ప్రాంతంలో సిఐటియు,ఏఐటియుసి యూనియన్ల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ,ఆటో ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ... తొమ్మిదిన జరిగే సార్వత్రిక సమ్మెలో పారిశ్రామిక కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.బిజెపి అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా నాలుగు లేబర్ కార్డు వెంటనే రద్దు చేయాలని జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొని కార్మిక చట్టాలను కాపాడుకోవాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జే.వెంకన్న ఊర్మిళ గౌస్ వై.వెంకటేశ్వర్లు, భీష్మాచారి ఆంజనేయులు స్వామి జంగయ్య, గంగారాం నరసింహరాజు వెంకటేష్ ఎల్లయ్య, ఏఐటీయూసీ నాయకులు పరమేష్ జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందించిన నైన్ గ్రూప్ సభ్యులు..



**కొల్చారం,జులై05(సూర్యరేఖ)** కొల్చారం మండలం చిన్న ఘనాపూర్ గ్రామానికి చెందిన నేత జీవయ్య అనారోగ్యంతో బాధపడుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న చిన్న ఘనపూర్ నైన్ గ్రూప్ సభ్యులు వారి కుటుంబానికి తమ వంతు సహాయంగా రూ 5వేలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఇప్పటివరకు చిన్న ఘనపూర్ గ్రామంలో మృతి చెందిన నిరుపేద కుటుంబాలకు (83) మందికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని,నైన్ గ్రూప్ సభ్యులు దుర్గేష్ గౌడ్,లక్ష్మీనారాయణ,నవీన్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి ,రవీందర్ రెడ్డి,లు తెలిపారు..

## కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుని జన్మదిన వేడుకలు





**అందోల్,జులై05(సూర్యరేఖ) :** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం కంజామల్పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.రాయికోడ్ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నర్సింహులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించి శ్రీపాల్ రెడ్డికి ఆ దేవుడు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో నిండు నూరేళ్లు వారి కుటుంబానికి కొండంత అండగా ఉండాలని ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు,వారి స్నేహితులు బాలాజీ నరసింహులు మల్లేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వస్తువులపై ఆరా...

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**






**కొల్చారం,జులై05(సూర్య రేఖ):** ప్రభుత్వ రెసిడెన్షియల్ గురుకులాలలో సౌకర్యాలను మెరుగుపరచడంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడంలో ప్రభుత్వం ప్రత్యేక ప్రత్యేక దృష్టి సారించిన దని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.శనివారం ఆయన ఆకస్మిక పర్యటనలో భాగంగా కొల్చారం మండలం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల,కళాశాలను తనిఖీ చేశారు.తరగతి గదులు,హాస్టళుమరుగుదొడ్లను పరిశీలించి,అవసరమైన చోట మెరుగుదలలను సూచించారు. విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు, మెనూపై ఆరా తీశారు. కల్పిస్తున్న వసతుల వివరాలను ప్రిన్సిపాళ్లను అడిగి తెలుసుకున్నారు. నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామని మరింత సౌకర్యాలు మెరుగు దిశగా కృషి చేస్తామన్నారు. కలెక్టర్ వెంట సోషల్ వెల్ఫేర్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా సీసీ రోడ్డు ప్రారంభోత్సవ శిలాఫలకం ఆవిష్కరణ






**నాంపల్లి, హైదరాబాద్, జూలై 05(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ శారదనగర్ లో భారతీయ జనతా పార్టీ సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ సీసీ రోడ్ పనులు పూర్తి అవ్వడంతో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యతిదిగా కేంద్ర మంత్రి,సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యులు గంగపురం కిషన్ రెడ్డి హాజరై వారి చేతుల మీదుగా సీసీ రోడ్డు ప్రారంభోత్సవ శిలాఫలకం ఆవిష్కరణ గావించి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భముగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు దేవర రాజేశ్వర్,భాజపా జాతీయ కౌన్సిల్ మెంబర్ బండారి రాధిక,బీజేపీ సీనియర్ నాయకులు గంగాధర్ అనిల్ విజయ్ ఆనంద్ దేవర విద్య సాగర్,ప్రభు పూజారి,బీజేపీ నాయకులు కార్యకర్తలు బస్తీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అధ్యక్షునిగా పదవీ బాధ్యతలు చేపట్టిన రామచంద్ర రావు

**పెద్ద ఎత్తున పాల్గొన్న ఉప్పల్ బిజెపి నియోజకవర్గ నాయకులు**

**ఉప్పల్,జూలై 05(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులుగా రామచందర్ రావు పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా తార్నాకలోని వారి నివాసం నుండి ఉస్మానియా యూనివర్సిటీలోని శ్రీశ్రీశ్రీ సరస్వతి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,తను చదివిన లా కాలేజ్,ఆర్ట్స్ కాలేజీ మైదానం గుండా భాగ్యనగరంలోని నడిబొడ్డున ఉన్న చార్మినార్ వద్ద నెలవైవున్న శ్రీశ్రీశ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారి దర్శించుకుని ఆశీస్సులు తీసుకున్నారు. అక్కడి నుండి నుంచి గన్ పార్క్ లోని తెలంగాణ అమర వీరుల స్తూపం వద్దకు చేరుకొని తెలంగాణ రాష్ట్రా సాధనలో తొలి దశ, మలిదశలలో అమరులైన తెలంగాణ అమరవీరులకు జోహార్లు అర్పించి పెద్ద ర్యాలీగా నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర పార్టీ



కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో తన పదవీ బాధ్యతలను చేపట్టిన కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, గోపాల్ గౌడ్,సోమశేఖర్ గౌడ్ రఘుపతి గౌడ్,



సంఘీ స్వామియాదవ్ నారాయణదాసు తిరుపతి సత్యనారాయణ షామీర్పేట్ చంద్రయ్య ఆలే నరేందర్,బోడ విద్యాసాగం్,చోటే మియా,వాసు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల పరిరక్షణకై ఈనెల 9న దేశవ్యాప్త సమ్మె





## కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని సమ్మెను జయప్రదం చెయ్యండి.. కార్మిక సంఘాల జేఏసీ నాయకులు

**మందమర్రి,జూలై 05(సూర్యరేఖ)** కార్మికుల ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి,వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడాన్ని నిరసిస్తూ ఈ నెల 9న చేపట్టిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికులు విజయవంతం చేయాలని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఏరియాలోని కెకె 5 గనిపై శనివారం నిర్వహించిన ద్వార సమావేశంలో కార్మికులను ఉద్దేశించి కార్మిక సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 9న జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన సమ్మెలో సింగరేణి కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని కార్మిక హక్కులను కాపాడుకోవాలని కోరారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను పెట్టుబడిదారులకు అమ్మకానికి పెట్టి కార్మికుల పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే నాలుగు లేబర్ కోడ్ ల విధానాన్ని రద్దు చేసి,44 కార్మిక చట్టాలను యదాతదంగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం 44 చట్టాలను రద్దు చేసి4 కోడులుగా విభజించి కార్మిక చట్టాలు,కార్మిక సంఘాలు,వేతన కమిటీలు లేకుండా కార్మికులను కార్మిక సంఘాలను నిర్వీర్యం చేసి కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తంచేశారు. దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు బ్రిటిష్ కాలం నాటి చట్టాలను అనేక పోరాటాల ద్వారా రద్దు చేసుకొని,44 కార్మిక చట్టాలను సాధించు కోవడం జరిగిందని, 44 కార్మిక చట్టాల పరిరక్షణకు ఈనెల 9న జరుగు దేశ వ్యాప్త సమ్మెలో సింగరేణిలో ఉన్న సంఘటిత, అసంఘటిత, ఓపెన్ కాస్ట్ ఓబి కార్మికులు,అన్ని విభాగాల సింగరేణి కార్మికులు పాల్గొని జయ ప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కె సమ్మయ్య, ఐఎన్టియుసి చీఫ్ ఆర్గనైజర్ సెక్రెటరీ రామ్ శెట్టి నరేందర్, సిఐటియు డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్. నాగరాజ గోపాల్,టీబీజీకేస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ బడికెల సంపత్ ఏఐటీయూసీ నాయకులు బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ భీమనాధుని సుదర్శన్, బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్ బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ సోమిశెట్టి రాజేశం, పిట్ సెక్రటరీ గాండ్ల సంపత్,ఐఎన్టియుసి ఏరియా నాయకులు మిట్ట సూర్యనారాయణ పిట్ సెక్రటరీ భీమారపు సద య్య సిఐటియు నాయకులు సాంబారు వెంకట స్వామి అల్లి రాజేందర్ ఆదర్శ్ టీబిజీకేఎస్ నాయకులు ఎ.వీరారెడ్డి,పోల్ సంపత్ మధుసూదన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ విద్యార్థి విభాగం నూతన కమిటీ ఎన్నిక



**మణికొండ,జులై05(సూర్యరేఖ)** భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని మణికొండ మున్సిపల్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు.భారత రాష్ట సమితి విద్యార్థి విభాగం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముఖేష్ రాజేంద్ర నగర్ అధ్యక్షుడు గౌతమ్,మణికొండ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ బీఆర్ఎస్ స్థానిక పార్టీ నాయకులు కలసికట్టుగా మణికొండ విద్యార్థి విభాగం (బిఆర్ఎస్వీ) కమిటీని నియమించారు. అందులో భాగంగా మణికొండ విద్యార్థి విభాగం అధ్యక్షుడుగా వీరమల్ల అజయ్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా సంగం శశాంక్,ప్రధాన కార్యదర్శి గా గుట్టమీది సాయితేజ,ఉపాధ్యక్షునిగా డి.ఆదర్శ్,కార్యదర్శిగా కరుణాకర్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ధనరాజ్,కార్యవర్గ సభ్యులుగా శ్రీకర్ అరుణ్ అనిల్ గణేష్ సంతోష్,మనోజ్ లకు నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ. బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పేద విద్యార్థు లకు అండగా ఉంటామన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడం జరుగుతుందన్నారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు అండగా ఉండటం జరుగుతుందని తెలిపారు.

## జులై 9 దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయండి



**కామారెడ్డి,జూలై05(సూర్య రేఖ)** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో ఉన్న దేశాయి బీడీ సెంటర్ లో కంపెనీ మేనేజర్ కు తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం,బిఎల్ టీయూ ఆధ్వర్యంలో కార్మిక సమక్షంలో సమ్మె నోటీసు అందజేశారు.అనంతరం రాష్ట్ర అధ్యక్షులు ఎస్. సిద్ధిరాములు,రాష్ట్ర ఉపాధ్యక్షులు నగరపు యెల్లయ్యలు మాట్లాడుతూ. బహుజన వామపక్ష కార్మిక సంఘాల జేఏసీ,భాగస్వామ్య కార్మిక సంఘాలు,ఏఐసిటీయు,బిఎల్ టీయూ,టీయుసిఐ,ఎఐఎఫ్ టీయూ,ఐఎఫ్ టీయూ,టీయస్ పియస్,కేహెచ్ పిఎస్,టీఎప్ టీయూ,బిఎప్ టీయూ తదితర కార్మిక సంఘాల జేఏసీల ఆధ్వర్యంలో జులై 9న జరిగే జాతీయ సమ్మె జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.జూలై 9న జరిగే జాతీయ సమ్మెలో తెలంగాణ రాష్ట్రములోని అన్ని రంగాల కార్మికులు,అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. స్వతంత్రం పూర్వం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం రద్దుచేసి,పెట్టుబడి దారులకు అదాని అంబనీ లకు ఉపయోగపడే చట్టాలను తీసుకురావడం,కార్మిక హక్కులను కాలరా సే 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,బీడీ పరిశ్రమపై పెట్టిన ఆంక్షలు ఎత్తి వేయాలని,జియస్ టీ కోఫ్టా చట్టం రద్దు చేయాలని,యావత్తు కార్మిక లోకం ముక్తకంఠంతో నినదిస్తున్న కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధా నాలను అవలంబిస్తూ కార్పోరేట్ పెట్టుబడుదారుల ప్రయోజ నాలకోసం దేశ ప్రజలు కార్మికులపైన భారాలు వేస్తూ ధరలు పెంచుతూ కార్మికుల పనిగంటలు పెంచుతూ కనీస వేతనాలు ఇవ్వకుండా ప్రజల్ని కార్మికుల్ని హక్కులు లేకుండా కట్టు బానిసల్లాగా దిగజారుస్తూ ప్రజాస్వా మ్య దేశంలో నియంత పరిపాలన లాగా మారుస్తూ రాజ్యాంగ పరంగా వచ్చిన హక్కు ల్ని తొలగిస్తున్నారు.యావత్తు కార్మికలోకం ప్రజా హక్కుల కోసం జరుగు తున్న జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేసారు.జూలై 9న జరిగే జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శంకర్,మారుతి,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ బాధ్యతలు చేపట్టిన బిజెపి అధ్యక్షులు రాంచందర్ రావును అభినందన తెలిపిన మేకల దయాసాగర్ రెడ్డి



**ఉప్పల్,జూలై05(సూర్య రేఖ):** తెలంగాణ భారతీయ జనతా పార్టీ అధ్యక్ష పదవీ చేపడుతున్న ఎన్.రాంచందర్ రావుకు ఉప్పల్ బిజెపి నాయకులు మేకల దయా సాగర్ రెడ్డి అభినందనలు తెలిపా రు.చార్మినార్ వద్ద కొలువైన భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీర్వాదాలు తీసికొని తదనంతరం తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ సాయుధ పోరాటంలో అసువులు బాసిన అమరవీరులకు రామచంద్రరావు నివాళులర్పించారు. అనంతరం నాంపల్లిలోని బీజేపీ పార్టీ ఆఫీసులో తెలంగాణ బీజేపీ పార్టీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మేకల దయాసాగర్ రెడ్డి మాట్లాడుతూ..మునుముందు పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేస్తూ,పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తూ,పార్టీని రాబోయే ఎన్నికలకు కార్యకర్తలను సమాయత్తం చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో కాషాయ పతకాన్ని రెపరెపలాడించాలని దయాసాగర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# అట్టహాసంగా ఆర్యన్ స్కూల్లో వనమహోత్సవం





**పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలి..**
**ప్రముఖ సంఘ సేవకులు ఆర్యన్ స్కూల్ చైర్మన్ మహేందర్ రెడ్డి**

**రాజేంద్రనగర్,జులై 05 (సూర్యరేఖ)** భావితరాల భవిష్యత్తుకు,పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రముఖ సంఘ సేవకులు ఆర్యన్ స్కూల్ చైర్మన్ మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. మైలార్ దేవుపల్లి డివిజన్ పరిధిలోని ప్రగతికాలనీలో గల ఆర్యల్ స్కూల్లో శనివారం వన మహోత్సవ కార్యక్రమంను అట్టహాసంగా నిర్వహించారు.పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థి ఒక మొక్కతో పాఠశాలకు రావడంతో పాఠశాల ఆవరణ మొత్తం మొక్కలతో నిండిపోయింది.పాఠశాల ప్రిన్సిపల్ సచిన్ జైస్వాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనమోత్సవ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మహేందర్ రెడ్డి పాల్గొని విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగించారు.నేటి బాలలే రేపటి పౌరులను చెందంగా...నేడు నాటిన చిన్న మొక్క భవిష్యత్ తరాలకు మహా వృక్షంగా మారి పర్యావరణ సంరక్షణ కోసం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పాఠశాలకు ప్రతి విద్యార్థి ఒక మొక్క తేవడం ఎంతో అభినందనీయమని అదే విధంగా మీ ఇళ్ళ ముందు మీ తల్లిదండ్రుల చేత ఒక్కో మొక్క నాటించాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల ప్రిన్సిపల్ సచిన్ జైస్వాల్ మాట్లాడుతూ. పర్యావరణ కోసం మొక్కలు నాటడం వాటి ప్రాముఖ్యత విద్యార్థులకు వివరించారు.పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు విద్యార్థులు మొక్కలు నాటారు.అనంతరం పాఠశాల నుంచి ర్యాలీగా బయలుదేరి మొక్కలు నాటడం వాటి ఆవశ్యకత గురించి ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలి పర్యావరణాన్ని కాపాడాలని నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# జగన్నాథుడి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి!





## రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్,జులై05(సూర్యరేఖ)** పూరి జగన్నాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో పూరి జగన్నాథ్ రథయాత్ర పండుగను పురస్కరించుకొని పూరి జగన్నాథ్ ప్రత్యేక పూజ కార్యక్రమం,అన్నదానం కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. శ్రీపూరి జగన్నాథ్ స్వామి వారి ఆశీస్సులతో చల్లని దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో పాడి పంటలతో జీవితాంతం ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.ఆ భగవంతుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. జగన్నాథుని ఆశీస్సులు దేశం అభివృద్ధిలో కొత్త శిఖరాలను అధిరోహించటానికి సహాయపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. జగన్నాథుని ఆశీస్సులతో,మన దేశం వృద్ధిలో కొత్త శిఖరాలను అధిరోహించాలి.ప్రతి భారతీయుడు సంతోషంగా సంపన్నంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ ప్రెసిడెంట్ అడికె జనార్ధన్,శ్రీకాంత్ రెడ్డి శంకర్,జగన్నాథ్ ఉత్సవ కమిటీ మండలి సభ్యులు రాంబాయ్,సుశీల్ రాజు ఉత్సవ కమిటీ సభ్యులు స్థానిక ఒరిస్సా ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఇద్దరు వ్యక్తుల అరెస్ట్ 3.200 కిలోల గంజాయి స్వాధీనం



**ఉప్పల్,జూలై05(సూర్య రేఖ):** మల్కాజిగిరి డిపిఈఓ సూచనలు వారి పర్యవేక్షణలో శనివారం ఉప్పల్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిబ్బందితో కలిసి చిలుకానగర్,నాచారం,ఉప్పల్ పరిసర ప్రాంతలో అక్రమంగా ఎండు గంజాయి రవాణా,అమ్మకాలు జరుపుతున్నారనే సమాచారం మేరకు ఇద్దరు వ్యక్తులను నాచారం పారిశ్రామికవాడలో పట్టుకున్నారు.కరీంనగర్ జిల్లాకు చెందిన అనుము అభిజిత్ కిరణ్,లక్కకుల రుకేష ల వద్ద నుంచి 3.200 కిలోల గంజాయి,సెల్ ఫోన్,హీరో ప్యాషన్ ప్రో బైక్(టీఎస్22ఈ8897) స్వాధీనం చేసుకుని వారి పై కేసు నమోదు చేశారు.తదుపరి నిందితులని విచారణ చేయగా నిందితులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని సీలేరు నుండి కిలోకు రూ.3 వేల చొప్పున ఎండు గంజాయిని తెచ్చి అవసరమైన వారికి ఎక్కువ ధరలకు చిన్న ప్యాకెట్లుగా చేసి ఎక్కువ ధరకు విక్రయించి లాభం పొందుతున్నారు.కేసులో ఉప్పల్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బి.ఓంకార్,ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు,ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ పి నరేష్ రెడ్డి,ఉప్పల్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించిన బిజెపి బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి



**బెల్లంపల్లి,జూలై05(సూర్య రేఖ)** భారతీయ జనతా పార్టీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 11 సంవత్సరాలు పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం బెల్లంపల్లి పట్టణంలో బీజేపీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దారా కళ్యాణి ఆధ్వర్యంలో బజార్ ప్రాంతంలో ప్రచారం నిర్వహిస్తూ కరపత్రాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చాజిల్లా అధ్యక్షులు కోడి రమేష్,అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ కుమార్ లు పాల్గొన్నారు. ప్రతి షాప్‌ను సందర్శిస్తూ వ్యాపారులు,స్థానిక ప్రజలను కలుస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గత 11 సంవత్సరాలుగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు,ప్రజల సంక్షేమానికి తీసుకొచ్చిన పథకాలు,దేశ అభివృద్ధి కోసం తీసుకున్న కీలక నిర్ణయాల గురించి తెలియ జేస్తూ ప్రకారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు శనిగారపు శ్రవణ్,పట్టణ ప్రధాన కార్యదర్శి కునురాజుల అరవింద్ యర్రోజు శ్రీనివాస్,దూది ప్రకాష్,పుల్లూరి రాము,కోధాటి కళావతి,పుల్లె ప్రశాంత్,గంపల చంద్రమౌళి,జీధుల రాములు,తోటపల్లి ఓం సాయి వేల్పుల రాజయ్య,కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

## భూ దందాలు,సెటిల్మెంట్లకు పాల్పడితే కఠిన చర్యలు


**రౌడీ షీటర్లు నేర ప్రవృత్తిని వీడి సత్ప్రవర్తనతో మెలగాలి**
**బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్**



**మందమర్రి,జూలై05(సూర్య రేఖ)** మందమర్రి సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్లు నేర ప్రవృత్తిని విడనాడి సత్ప్రవర్తనతో మెలగకపోతే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ హెచ్చరించారు. పోలీసుస్టేషన్ లో శనివారం రౌడీషీటర్లకు నిర్వహించిన కౌన్సిలింగ్ లో ఆయన మాట్లాడుతూ..భూ దందాలు సెటిల్మెంట్లు అలజడులు,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.రౌడీషీటర్ల కదలికలపై నిఘా పెట్టి అనుమానం వస్తే అదుపులోకి తీసుకుని బైండోవర్ చేస్తామని హెచ్చరించారు.రౌడీ షీటర్ల మూలంగా వారి కుటుంబ సభ్యులు,పిల్లల భవిష్యత్తు అంధకారమవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో డాక్టర్ల పిల్లలు డాక్టర్లు,పోలీసుల పిల్లలు పోలీసులు అవుతున్నారనీ,రౌడీ షీటర్ల పిల్లలు మిమ్మల్ని అనుసరిస్తే వారు నేరస్తులుగా మారే ప్రమాదం ఉందనీ ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని నేర ప్రవృత్తిని వీడి సమాజ హితానికి కృషి చేయాలని సూచించారు.నేర ప్రవృత్తిని వీడి,సత్ప్రవర్తనతో జీవించే వారికి పోలీసు శాఖ అండగా ఉంటుందని ఆయన భరోసా కల్పించారు.పాత కక్షలకు స్వస్థి చెప్పి సంపూర్ణమైన మార్పు వస్తే,ఉన్నతాధికారుల సూచనల మేరకు రౌడీ షీట్లను తొలగించే అంశాన్ని కూడా పరిశీలిస్తామని ఇకకైనా కొత్త జీవితానికి నాంది పలకాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి,ఎస్సై రాజశేఖర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మణికొండ మున్సిపాలిటీలో ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి..

**మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ**



**మణికొండ,జులై05 (సూర్యరేఖ)**మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేయడం జరుగు తుందని మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు. ప్రజల సౌకర్యార్థం మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని రూ. 777 లక్షల బడ్జెట్ తో పలు అభివృద్ధి పనులను రాజేంద్రనగర్ నియోజకవర్గ శాసన సభ్యుడు ప్రారంభించే సందర్భంగా సమన్యాయం పాటిస్తూ పారదర్శకంగా పనులు పర్యవేక్షించడానికి వీలుగా వివిధ పార్టీల నాయకులు పాల్గొనడానికి ఆహ్వానించారు.కానీ అందుకు పూర్తి విరుద్ధంగా మున్సిపల్ కమిషనర్ వ్యవహరిస్తూ పక్షపాత ధోరణితో ఒంటెద్దు పోకడగా మణికొండ భారత రాష్ట్ర సమితి స్థానిక నాయకులను కలుపుకుపోన్నందుకు విరుద్ధముగా,ఈ చర్యలను ప్రజల మద్దతుతో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కుంభగల్ల ధనరాజ్ గుట్టమీద నరేందర్,బొమ్మ ఉపేందర్నాథ్ రెడ్డి,అందె లక్ష్మణ్ రావు,ఏర్పుల శ్రీకాంత్,రామ సుబ్బారెడ్డి, రూపా రెడ్డి,సంగం శ్రీకాంత్,గోరుకంటి విఠల్ బుద్ధోల్ బాబు,భాను చందర్,యాలల కిరణ్,శ్రీనాథ్ గౌడ్,ఆరిఫ్ షేక్ మహమ్మద్,జైరామ్ తదితరులు తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

# మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో సమస్యల పరిష్కారానికి కృషి





నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్,జులై05(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.భవానికాలనీలో అభివృద్ధి పనుల్లో భాగంగా శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను రాజేంద్రనగర్ నియోజక వర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అధికారులతో కలిసి పర్యవేక్షించారు.కాలనీ ప్రధాన సమస్యలు డ్రైనేజీ వ్యవస్థ రోడ్స్,వర్షపు నీరు తదితర సమస్యల గురించి తోకల శ్రీనివాస్ రెడ్డి చర్చించారు. ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...భక్తులకు ఇబ్బంది కలగకుండా జరుగుతున్న ఫ్లోరింగ్,రోడ్డు అభివృద్ధి పనుల్లో ఎక్కడ కూడా నాణ్యత లోపాలు లేకుండా పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకలం నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోని తీసుకొని రావాలని అధికారులను ఆదేశించారు. కాలనీలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు చక్రధర్ లక్ష్మణ్ రూపేష్ సత్యనారాయణ శ్రీకాంత్ రెడ్డి బాలరాజ్,సురేష్ ముదిరాజ్ వందనం చంద్రకాంత్ నాగరాజు హరికృష్ణ, సుగుణ చంద్ లక్ష్మణ్,ఎన్ను శంకర్ రెడ్డి,జీహెచ్ఎంసీ వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్ బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధికి కృషి









ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

**మణికొండ,జులై05(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.ప్రతి మనిషికి మణికొండ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలలో పాల్గొన్నారు.మణికొండ మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శనివారం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు.శివ నగర్ కమ్యూనిటీ హాల్ వార్డు నెం.18లో రూ.42 లక్షల వ్యయంతో నిర్మించిన శివనగర్ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం చేశారు.అల్కాపూర్ లోని పార్క్-1 వార్డు నెం.9లో రూ.100 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన పార్క్-1ను సందర్శించారు.స్పెక్ట్రమ్ విల్లాస్ వద్ద బాక్స్ కల్వర్ట్ వార్డు నెంబర్ 7 లో రూ.75 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన బాక్స్ కల్వర్ట్ ప్రారంభోత్సవం,వెంకటేశ్వర కాలనీలో సీసీ రోడ్డు వార్డు నెంబర్ 4 లో రూ.50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు ఉదయం శంకుస్థాపన,అలిజాపూర్ రోడ్డులో సెంట్రల్ మీడియన్ లో వార్డు నెంబర్ 6 లో రూ.50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న సెంట్రల్ మీడియన్‌కు శంకుస్థాపన తిరుమల హిల్స్ పార్క్ వార్డు నెంబర్ 17 లో రూ.60 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన తిరుమల హిల్స్ పార్క్ ప్రారంభోత్సవం,శివాజీ నగర్ కమ్యూనిటీ హాల్ వార్డు నెంబర్ 14 లో రూ.125 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన శివాజీ నగర్ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం,జలమండలి కార్యాలయం సమీపంలో కమ్యూనిటీ హాల్ వార్డు నెంబర్ 13 లో రూ.275 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం చేశారు.మొత్తం రూ.777 లక్షల రూపాయల విలువైన ఈ అభివృద్ధి పనులతో మణికొండ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని అన్నారు. నియోజకవర్గ పరిధిలోని సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నానన్నారు.ఈ కార్యక్రమాలకు,స్థానిక నాయకులు అధికారులు ఉన్నారు.

## నాన్ బెయిలబుల్ వారెంట్ లో ఫ్రీ కమిషనరేట్ గా రాచకొండ కమిషనరేట్




వివరాలను వెల్లడించిన సీపీ సుధీర్ బాబు

**ఉప్పల్,జూలై05(సూర్య రేఖ):** నెల రోజుల వ్యవధిలో నాన్ బేలేబుల్ వారెంట్ కేసులను పరిష్కార దిశగా రాచకొండ పోలీసులు కృషి చేసినట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు వెల్లడించారు.శనివారం ఉప్పల్ లోని ఎస్ వి ఎం గ్రాండ్ హెూటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో 50,249పిటి ట్రయిల్స్ కేసులు ఉన్నాయని తెలిపారు.కోర్ట్ నుండి నోటిసులు వచ్చిన గైర్హాజరు అవుతుండడంతో నాన్ దేలేబుల్ వారెంట్ జారీ అవుతున్నట్లు వివరించారు.నేరస్థులు బయట తిరిగి మళ్ళీ నేరాలకు పాల్పడుతున్నట్లు రాచకొండ పోలీసుల విచారణలో వెల్లడైనట్లు స్పష్టం చేశారు.రాచకొండ కమిషనరేట్ పరిధిలో జీరో నాన్ భలేబుల్ వారెంట్ చేయడమే లక్షంగా ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు.గత ఏడాదిలో 1088 పెండింగ్ నాన్ బేలేబుల్ వారెంట్ కేసులున్నాయని,ఈ ఏడాది ఏప్రిల్ నాటికి 2847 కేసులు ఉన్నట్లు తెలిపారు.నాన్ బేలేబుల్ వారెంట్ కోసం కోసం 9 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు.నాన్ బేలేబుల్ వారెంట్ కేసుల్లో ఏపీ,మహారాష్ట్ర,రాజస్థాన్ లో నిందితులు ఉన్నారని వెల్లడించారు.30 రోజుల్లో 2024 మంది నిందితులను కోర్టులో పోలీసులు హాజరు పరిచినట్లు పేర్కొన్నారు.మిగిలిన 823నిందితులకు కోర్ట్ నోటిసులు జారీ చేయాల్సి ఉందని,1408మందిపై 2023వరకు దీర్ఘకాలిక నాన్ వెలబుల్ వారెంట్ జారీ అయి ఉన్నాయని వివరించారు.అందులో 52మంది మరణించారు.. మిగిలిన నిందితుల కేసులో కోర్టులో ట్రయిల్స్ నడుస్తున్నాయి. నాన్ వెలబుల్ వారెంట్ కేసుల్లో 14మంది జైల్లో ఉన్నారు.. పరారీలో ఉన్న 13మంది కోర్టులో హాజరు పరిచినట్లు వివరించారు.నలుగురిపై డ్రగ్స్ కేసులున్నాయి.కోర్టులో నిందితులపై విచారణ కొనసాగుతోంది.నాన్ బెలెబుల్ కేసులను ఛేదించిన పోలీసులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.ఈ సమావేశంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలోని డిసిపిలు,ఏసీపీలు సిఐలు,ఎస్సైలు పాల్గొన్నారు.

## బాసర ఐఐఐటికి ఎలకుర్తి పాఠశాల నుంచి నలుగురు విద్యార్థినుల ఎంపిక

అభినందించిన ఉపాధ్యాయ బృందం




**టేక్మాల్,జులై05(సూర్యరేఖ):** పట్టుదల,కృషి,సాధించాలనే తపన ఉంటే ఏదైనా సాధించవచ్చు అని టేక్మాల్ మండలం జెడ్ పి హెచ్ ఎస్ ఎలకుర్తి విద్యార్థులు నిరూపించారు.మారుముల గ్రామంలో సామాన్య కుటుంబంలో పుట్టి తమ పట్టుదలతో రోజు పాఠశాలకు నడుచుకుంటూ వెళ్లి పాఠశాలలో కష్టపడి విద్యార్థినులు చదివి పదవ తరగతిలో 500కు పైగా మార్కులు సాధించారు.దీనితో వాళ్ళను అదృష్టం వరించి బాసర ఐఐఐటిలో సీటు సాధించడంతో వాళ్లు ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాలనుండి నలుగురు విద్యార్థి నులు జాహ్నవి సంగీత దివ్య సునీత బాసరా ఐఐఐటికు ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థినులను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ..ఈ పాఠశాల నుండి నలుగురు విద్యార్థులు ఐఐఐటి ఎంపిక కావడం చాలా గొప్పవిషయం అని,తాము బోధించిన తీరు దానికి తోడు విద్యార్థినుల కష్టం,వారి పట్టుదలతో అనుకు న్న లక్ష్యం దిశగా విద్యార్థులు కష్టపడి చదివి బాసరలో సీటు సాధించడం గర్వించదగ్గ విషయమని,ఐఐఐటిలో కుడా ఇదే స్ఫూర్తిగాకష్టపడి చదివి విద్యార్థినులు జీవితంలో మంచి ఉన్నత స్థానంలో స్థిరపడి ఉపాధ్యాయులకు, పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని ఈ సందర్భంగా తెలియజేసారు.

## బీసీ ఐక్య వేదిక ఉపాధ్యక్షులు,కార్వాన్ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు జూలూరు మోహన్ రావుకు రిటైర్మెంట్ శుభాకాంక్షలు.



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 5(సూర్యరేఖ)** బీసీ ఐక్య వేదిక ఉపాధ్యక్షులు కార్వాన్ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు జూలూరు మోహన్ రావు రిటైర్మెంట్ అయిన సందర్భంగా గుడిమల్కాపూర్ లోని వారి నివాసంలో బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు కొల్లూరు అనిల్ కుమార్ అధ్యక్షతన ఐక్యవేదిక కార్యవర్గ సభ్యుల బృందంతో కలిసి పూలమాలతో సత్కరించి శాలువాతో సన్మానించి వారికి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా బీసీ ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ...జూలూరు మోహన్ రావు 1987లో మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీసెస్ యందు ఫిట్టర్ గా తన ప్రస్తానాన్ని ప్రారంభించి 38 సంవత్సరాలు పదవిలో కొనసాగి జూన్ 30న డిఆర్డిఎల్ సంస్థలో ఎంసీఎంగా పదవి విరమణ పొందడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీఐకి వేదిక సలహాదారులు నన్న నర్సింగ్ దాస్,గౌరవ అధ్యక్షులు అడిగే మల్లికార్జున్,ఉపాధ్యక్షులు పంబి శ్రీనివాస్,సోమని వెంకటేష్ కోశాధికారి జింక కృష్ణ,జాయింట్ సెక్రెటరీ రంగ్రేజీ నర్సింగ్, ఆమంచి రాకేష్ కుమార్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనలపై పోలీసుల ప్రత్యేక డ్రైవ్..



**మందమర్రి,జూలై 05(సూర్యరేఖ)** రోజు రోజుకు పెరుగుతున్న ప్రమాదాల నేపద్యంలో పట్టణంలోని సిఈఆర్ క్లబ్ సమీపంలో శనివారం రాత్రి ఎస్ఐ రాజశేఖర్,అదనపు ఎస్ఐ శ్రీనివాస్,ల ఆద్వర్యంలో స్పెషల్ డ్రైవ్ చేపట్టారు.ఈ సందర్భంగా పట్టణంలోని వాహన ధ్రువ పత్రాల తనిఖీ,డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్,ట్రిబుల్ రైడింగ్,హెల్మెట్,నంబరు ప్లేట్లు లేని వాహనాలు,మైనర్ డ్రైవింగ్,డాక్యుమెంట్,లు లేని వాహనాలను గుర్తించి అపరాధ రుసుం వేశారు.ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించే వాహన యజమానులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.రోడ్డు ప్రమాదాలు తగ్గించడంతో పాటు, చోరీకి గురైన వాహనాలను గుర్తించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు.సురక్షితంగా తమ గమ్యాన్ని చేరుకోవడానికి వాహన దారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో బ్లూకోర్ట్ విశ్వనాధ్ రాజేందర్,హెడ్ కానిస్టేబుల్ మోయిన్, హెూంగార్డు శ్రావణ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# లోక కల్యాణార్థమే జగన్నాథ రథయాత్ర







**జగన్నాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి..**

**శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్,జులై05(సూర్యరేఖ)** మైలార్ దేవ్ పల్లి డివిజన్లో హౌసింగ్ బోర్డ్ కాలనీలో పురవీధుల్లో శనివారం జగన్నాథ రథయాత్ర వైభవంగా సాగింది. రథయాత్రను ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పూజలు నిర్వహించి లాంఛనంగా ప్రారంభించారు.ప్రత్యేకంగా అలంకరించిన రథంలో జగన్నాథ బలరామ సుభద్రాదేవి మూర్తులు,ముందు భాగంలో శ్రీప్రభుపాదుల విగ్రహాన్ని ఉంచి హారతి సమర్పించారు.రథయాత్ర ఊరేగింపుకన్నుల పండుగగా కొనసాగింది.పూరి జగన్నాథుని రథయాత్రను అందంగా అలంకరించి,భక్తి పాటలతో నృత్యాలు చేస్తూ కోలాటం ఆడుతూ ఆనందోత్సవాల నడుమ రథయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యేటి.ప్రకాష్గౌడ్ మాట్లాడుతూ. జగన్నాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. నేటి యువతరానికి ఈలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమ్మెకు కార్మిక వర్గం దూరంగా ఉండండి

**ఏరియా జీఎం జి.దేవేందర్**



**మందమర్రి,జూలై 05(సూర్యరేఖ)** జాతీయ కార్మిక సంఘాలు జులై 9న తలపెట్టిన ఒకరోజు దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు సింగరేణి కార్మికవర్గం దూరంగా ఉండి యధా విధిగా విధులకు హాజరు కావాలని సింగరేణి ఏరియా జిఎం జి. దేవేందర్ విజ్ఞప్తి చేశారు.జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిఎం మాట్లాడుతూ...సమ్మెల సంస్కృతిని మరచి అభివృద్ధి పదంలో సాగుతున్న సింగరేణిలో మళ్లీ సమ్మెకు పిలుపునివ్వడం దురదృష్టకరమని అన్నారు. సమ్మె డిమాండ్లు సింగరేణి పరిధిలో లేవని సంస్థ పరిష్కరించే అంశాలు కావని ప్రతి ఉద్యోగి విధులకు హాజరై లక్ష్యసాధనలో సంస్థ అభివృద్ధికి సహకరించాలన్నారు.కార్మిక సంఘాలు జూలై 9న పిలుపునిచ్చిన సమ్మె డిమాండ్లలో సింగరేణి కార్మికులకు సంబంధించిన అంశాలు లేవని సింగరేణి సంస్థ పరిధిలోని సమస్యలు చర్చలద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉన్నందున కార్మికులు ఈ సమ్మెలో పాల్గొనవలసిన అవసరం ఉందా అని ప్రశ్నిస్తూ కార్మికులు ఒకసారి ఆలోచించాలని ఆయన కోరారు. ఇప్పటికే వివిధ కారణాలతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి,ఓవర్ బర్డెన్ తొలగింపులో వెనుకబడి ఉన్నామని,జులై,ఆగష్టు నెలల్లో వర్షాల ప్రభావం వల్ల ఉపరితల గనుల్లో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలుగుతుందని, లక్ష్యసాధనకు ప్రతీ రోజు సాధించే బొగ్గు ఉత్పత్తి సంస్థకు ఎంతో తోడ్పాటునందిస్తుందన్నారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరగడానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి సాధిస్తూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ ఆయన స్పష్టం చేశారు.

**ఒక్కరోజు సమ్మెతో సంస్థకు 76 కోట్ల నష్టం**

ఒక్క రోజు సమ్మెతో సింగరేణి సంస్థకు సుమారు రూ.76 కోట్లు నష్టం వాటిల్లనుండగా, కార్మికులు వేతనాల రూపంలో సుమారు రూ.13.07 కోట్లు కోల్పోతారని అంతే కాకుండా 1.92 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి నష్టం వాటిల్లనుందని ఆయన వివరించారు. ఒక్కరోజు సమ్మె కారణంగా బొగ్గు ఉత్పత్తి నిలిచిపోవడంతో సింగరేణి సంస్థకు ఆర్థిక నష్టం, వేతనాల నష్టం, బొగ్గు ఉత్పత్తిపై ఆధారపడిన పరిశ్రమలు వివిధ రంగాలపై ప్రభావం పడుతుందని దీంతో విశ్వసనీయత దెబ్బతింటుందని అలాగే దీర్ఘకాలికంగా సంస్థకు నష్టం కలిగిస్తుందని స్పష్టం చేశారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని సంబంధం లేని అంశాలతో జూలై 9న తలపెట్టిన సమ్మెకు కార్మికులు దూరంగా ఉండి, యధావిధిగా విధులు నిర్వహించాల్సిందిగా జిఎం విజ్ఞప్తి చేశారు.

## బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు



**మందమర్రి,జులై05(సూర్య రేఖ)** మందమర్రి మండలంలోని తెలంగాణ మోడల్ (ఆదర్శ) పాఠశాలలో పదోవ తరగతి పూర్తి చేసిన ఐదుగురు విద్యార్థులకు బాసర ఐఐఐటీ క్యాంపస్ లో ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో ప్రవేశం లభించిందని పాఠశాల ప్రిన్సిపాల్ సారా తస్నిమ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..2025-26 విద్య సంవత్సరానికి గాను బాసర ఐఐఐటికి సీహెచ్ సిరి అఫ్రీన్ సఫ్రీన్,సోఫియా ప్రేరణ,అశ్విక్ తేజ్ లు ఎంపికయ్యారని తెలిపారు.ట్రిపుల్ ఐటీలో చాలా పోటీ ఉన్నప్పటికీ తమ విద్యార్థులు ప్రతిభతో నిలబడ్డారని ఆదర్శ పాఠశాలలో విద్యతో పాటు విలువలపై దృష్టి పెట్టె విద్యా విధానం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని చెప్పారు.జిల్లా వ్యాప్తంగా 30 మంది విద్యార్థులు ఐఐఐటికి ఎంపిక కాగా మందమర్రి పట్టణానికి చెందిన మోడల్ స్కూల్ విద్యార్థులు 5 గురు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని,అంకిత భావంతో బోధించే ఉపాధ్యాయుల కృషితోనే ప్రతిష్టాత్మక ఐఐఐటీలో విద్యార్థులు సీట్లు సాధించారని ఆమె స్పష్టం చేశారు.ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్,ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## రామాయంపేట సాంఘిక సంక్షేమం

**డిగ్రీ కళాశాల,సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, మహాత్మా జ్యోతిభా పూలే పాఠశాలలను పరిశీలించిన అదనపు కలెక్టర్ నగేష్**



**రామాయంపేట,జూలై05(సూర్య రేఖ)** నియోజకవర్గంలోని ప్రభుత్వ సంక్షేమ గురుకులాలను అదనపు కలెక్టర్ నగేష్ పరిశీలించారు.అక్కడి మౌలిక వసతులపై అదనపు కలెక్టర్ ఆరా తీశారు. సాంఘిక గిరిజన మైనార్టీ, వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలు,కళాశాలలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయా పాఠశాలలు,కళాశాలల్లో రికార్డులు మెనూని పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ..ఉన్నతమైన విద్యా ప్రమాణాలు,మౌలిక వసతులు,పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు.

## బీసీ కార్యనిర్వాహకుల చైతన్య సదస్సును జయప్రదం చెయ్యండి

**మాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్**



**ఉప్పల్,జులై05(సూర్య రేఖ):** బీసీలు అందరూ ఏకమైతేనే రాజ్యాధికారం సాధ్యమని మన ఆలోచన సాధన సమితి (మాస్) తెలంగాణ రాష్ట్ర ప్రాధాన కార్యదర్శి బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్ అన్నారు.మాస్ ఆధ్వర్యంలో జులై 6 ఆదివారం ఉదయం 10 గంటలకు 135 గ్రామాలు,37 అసెంబ్లీ నియోజకవర్గాల నుండి బీసీ నేతలు పెద్ద ఎత్తున తరలివస్తున్నారన్నారు.బీసీ కార్యనిర్వాహకుల చైతన్య సదస్సును రాష్ట్ర అధ్యక్షుడు కటకం నర్సింగ్ రావు నేతృత్వంలో నాగోల్ లోని రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

## తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపిన పాక జ్ఞానేశ్వరి



**కామారెడ్డి,జూలై05(సూర్య రేఖ)** కామారెడ్డి జిల్లా ప్రజలకు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ఉపవాసం ఉండి దైవ చింతన స్మరించుకోవాలని ఆమె అన్నారు.కామారెడ్డి జిల్లాలో జై బాపు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమం విజయవంతం చేస్తామని ఆమె అన్నారు.కామారెడ్డి జిల్లా శాసనసభ్యులు జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు,బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి,ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్రావుల ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.కామారెడ్డి జిల్లాలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కష్టపడి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను గెలిపించాలని ఆమె అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్రావు జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆమె అన్నారు.అలాగే కామారెడ్డి జిల్లా ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ ఏకగ్రీవంగా నియామకం..



**రామయంపేట,జూలై05(సూర్య రేఖ)** రామాయంపేట పట్టణంలో శనివారం ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బుంజుర్ విజయ్ మాదిగ హాజరయ్యారు.ఈ కమిటీ అధ్యక్షులుగా ఎర్ర నరేష్ మాదిగ,అధికార ప్రతినిధిగా బొర్ర శేఖర్ మాదిగ,ప్రధాన కార్యదర్శిగా జేరిపోతుల అశోక్ మాదిగ,ఉపాధ్యక్షులుగా కుంతాలపల్లి రాజు మాదిగ పూర్ర రామస్వామి మాదిగ,కార్యదర్శులుగా పంచమి చంద్రం మాదిగ నెమలి చంద్రం మాదిగ,కోశాధికారిగా హంస రాజు మాదిగ సలహాదా రులుగా వెంకటాపురం బాబు మాదిగ,బూరగల శ్రీను మాదిగ చెప్పాల మహేష్ మాదిగ చేపూరి సిద్ధరాములు మాదిగ,చేపూరి రమేష్ మాదిగ సభ్యులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పాతూరి రాజు మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లద్ద నర్సింలు మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు మల్యాల కిషన్ మాదిగ,విహెచ్పిఎస్ జిల్లా నాయకులు కుమ్మరి కుమార్ వీహెచ్పీఎస్ నాయకులు గంగాపురం సంజీవ్ మాదిగ,పాతూరి శ్రీనివాస్ మైలారం ఉదయ తదితర నాయకులు పాల్గొన్నారు.



## హీరో సుహాస్ 'ఓ భామ అయ్యో రామ' ట్రైలర్ విడుదల

సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తుతున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధల దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జూలై 11న చిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేట్రిలక్ రిలీజ్ కానుంది. కాగా ఈ చిత్రం ట్రైలర్‌ను శనివారం విడుదల చేశారు మేకర్స్. ట్రైలర్‌ను గమనిస్తే.. ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషన్, హీరో, హీరోయిన్స్ ఎనర్జీ, ఇలా ఈతరం ప్రేక్షకులతో పాటు అన్ని వర్గాల వారిని అలరించే ఫుల్ ప్యాకేజీగా ఈ చిత్రాన్ని రూపొందించారని అర్థమవుతోంది. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ " ట్రైలర్ విడుదలైన కొద్ది సమయంలోనే మంచి స్పందన వస్తోంది. ట్రైలర్ చూసిన వారు ఈచిత్రం షూర్ షాట్ విజయం అంటుంటే ఆనందంగా ఉంది. క్యూట్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రత సన్నివేశం ఆడియన్స్‌ను ఎంటర్‌టైన్ చేస్తుంది. హీరో సుహాస్, మాళవిక మధ్య వచ్చే లవ్ సీన్స్ కూడా అలరించే విధంగా ఉంటాయి. సుహాస్ కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో రూపొందుతున్న చిత్రమిది. తప్పకుండా ఈ చిత్రం అందరికి కొత్త అనుభూతినిస్తుంది. జూలై 11న చిత్రాన్ని విడుదల చేస్తున్నాం. పూర్తి ఎంటర్‌టైనింగ్‌గా రాబోతున్న ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ మీ హృదయాలను దోచుకుంటుంది. తప్పకుండా నిర్మాతగా ఓ మంచి సినిమాను ఇవ్వబోతున్నాం అనే నమ్మకం ఉంది అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ ఇటీవల విడుదలైన ప్రతి ప్రమోషన్ కంటెంట్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఓ క్వాలిటీ సినిమాను ప్రేక్షకులకు ఇవ్వడానికి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మాత హరీష్ ఈ చిత్రాన్ని ఎక్కడా రాజీపడకుండా సినిమాను నిర్మించాడు. ప్రొడక్ట్ క్వాలిటీగా రావడానికి ఆయనే కారణం. మణికందన్ ఫోటోగ్రఫీతో ఈ సినిమాను చాలా కలర్‌ఫుల్‌గా మలిచాడు.రథన్ ఈ లవ్‌స్టోరీకి చాలా మంచి సంగీతాన్ని అందించాడు. ఈ సినిమాలో ఉన్న ఆరుపాటలు వేటికవే అనే విధంగా బ్యూటిఫుల్‌గా ఉంటాయి అన్నారు. ఈ చిత్రంలో ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ అతిథి పాత్రలో కనిపించబోతున్నాడు. మణికందన్ సినిమాటోగ్రఫీని అందిస్తున్న ఈ చిత్రానికి రథన్ సంగీతాన్నిసమాకూరుస్తున్నాడు. బ్రహ్మ కదలి ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నాడు

## మళ్లీ వాయిదా పడిన అనుష్క 'ఘాటీ'.. ప్రకటించిన మేకర్స్

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో నటిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'ఘాటీ' మరోసారి వాయిదా పడింది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. సినిమా అనేది ఒక జీవనది లాంటిది. కొన్నిసార్లు ఉరకలు వేస్తుంది.. కొన్నిసార్లు లోతు పెంచుకోవడం కోసం ఆగుతుంది. ఘాటీ కేవలం ఒక సినిమా కాదు. అది పర్వతల ప్రతిధ్వనులు, అడవి గాలి, ప్రకృతి నుంచి చెక్కబడిన అద్భుతమైన కథ. ఈ సినిమాలోని ప్రతి ఫ్రేమ్ అద్భుతంగా మారడం కోసం, సినిమాను వాయిదా వేయాలని మేము నిర్ణయించుకున్నాము. సినిమాపై మీకున్న ప్రేమకు, మీ సహనానికి మా కృతజ్ఞతలు. అవుట్‌పుట్ అత్యుత్తమంగా వచ్చిన తర్వాతే సినిమాను విడుదల చేస్తామని అధికారికంగా ప్రకటిస్తున్నాము అంటూ టీమ్ ప్రకటించింది. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క నటిస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. యూవీ క్రియేషన్స్ సమర్పణలో, రాజీవ్ రెడ్డి, సాయిబాబా నిర్మిస్తున్న ఈ చిత్రం నుండి విడుదలైన గ్లింప్స్ ఇప్పటికే ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. తాజా సమాచారం ప్రకారం, సినిమాకు సంబంధించిన సీజీ (కంప్యూటర్ గ్రాఫిక్స్) పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, విడుదల తేదీ లోపు అవి పూర్తయ్యే అవకాశం లేదని తెలుస్తోంది.





## శేఖర్ కమ్ముల ఫిమేల్ ఓరియంటెడ్ మూవీ..

# పవర్‌ఫుల్ పాత్రలో సమంత!


"శేఖర్ కమ్ములతో సినిమా చేయాలని ఉంది. హీరోయిన్లకు ఆయన మంచి పాత్రలు రాస్తారు" అన్నట్లుగా ఓ సందర్భంలో సమంత పేర్కొన్నారు. ఇప్పుడు ఆ సమయం ఆసన్నమైనట్లు తెలుస్తోంది. ఇటీవల నాగార్జున-ధనుష్‌లతో 'కుబేర' వంటి హిట్ మూవీ ఇచ్చిన శేఖర్ కమ్ముల తదుపరి ఒక ఫిమేల్ ఓరియంటెడ్ సినిమా చేయాలనుకుంటున్నారని సమాచారం. ఈ చిత్రంలో సమంత కథానాయికగా నటిస్తారనే టాక్ వినిపిస్తోంది. ఒక బలమైన అంశం చుట్టూ తిరిగే ఈ చిత్రంలో కథానాయిక పాత్ర చాలా వపర్‌ఫుల్‌గా ఉంటుందట. ఇదిలా ఉంటే నాని హీరోగా శేఖర్ కమ్ముల ఓ సినిమా చేయనున్నారనే వార్త వచ్చిన విషయం తెలిసిందే. "ఈ సినిమాకి సంబంధించిన చర్చ ఇంకా ప్రారంభ దశలోనే ఉంది. పూర్తి స్క్రిప్ట్ రెడీ అయ్యాక ఈ సినిమా గురించిన వివరాలను షేర్ చేస్తాను" అని ఆ మధ్య శేఖర్ కమ్ముల స్పష్టం చేశారు. ఈలోపు సమంతతో ఆయన సినిమా చేయనున్నారనే వార్త తెరపైకి వచ్చింది. మరి... శేఖర్ కమ్ముల దర్శకత్వంలో నెక్ట్స్ రానున్న సినిమా ఏంటి? అది హీరో ఓరియంటెడ్ మూవీనా? లేక హీరోయిన్ ఓరియంటెడా? ఎవరు నటిస్తారు? అనేది తెలియాలంటే కొన్నాళ్లు వేచి చూడక తప్పదు.

## నా పెళ్లి గురించి మీకెందుకు: రెజీనా



ఈ తరం అమ్మాయిలు పెళ్లి కంటే కెరీర్‌పైనే ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారన్నది కాదనలేని విషయం. ఇంతకు ముందు 16, 18 ఏళ్లకే అమ్మాయిలను పెళ్లీడుకొచ్చారనే వారు. ఇప్పుడు అంతా మారిపోయింది. 21 ఏళ్లు దాటిన తరువాతనే పెళ్లిపై ఆసక్తి చూపుతున్నారు. అయితే సినిమా రంగంలో అయితే 35 దాటిపోతోంది. చాలా మంది హీరోయిన్లు మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్స్‌గానే ఉంటున్నారు. అలాంటి వారిలో నటి రెజీనా ఒకరు. ఈమె బహుభాషా నటి. తమిళం, తెలుగు, కన్నడం భాషల్లో కథానాయకిగా నటించి పాపులర్ అయ్యారు. ముఖ్యంగా తమిళంలో 2005లో విడుదలైన కండనాళ్ మొదల్ చిత్రంతో ఎంట్రీ ఇచ్చారు. ఆ తరువాత నటించిన అసుర చిత్రం మంచి పేరు తెచ్చిపెట్టినా, శివకార్తికేయన్‌కు జంటగా నటించిన కేడీబిల్లా కిల్లాడి రంగా చిత్రంతో మంచి విజయాన్ని అందుకున్నారు. ఆ తరువాత తెలుగు, కన్నడం భాషల్లోనూ పలు విజయవంతమైన చిత్రాల్లో నటించారు. అయితే కొంత కాలంగా సరైన అవకాశాలు రావడం లేదనే చెప్పాలి. దీంతో ప్రత్యేక పాటల్లో నటించడంతోపాటు ప్రతినాయకి పాత్రల్లో నటించడానికి సై అన్నారు. అదే సమయంలో వెబ్ సిరీస్‌లోనూ నటించడం ప్రారంభించారు. ఇలా వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుంటున్న రెజీనా చాలా బోల్డ్ నటి అనే ముద్ర వేసుకున్నారు. అందాలారబోతకు నో చెప్పని ఈ భామ వయసు 34 ఏళ్లు. ఈమె తమిళంలో చివరిగా నటించిన చిత్రం విడాముయర్చి. అందులో నెగిటీవ్ పాత్రలో నటించారు. కాగా ఇటీవల ఒక భేటీలో 34 ఏళ్లు వచ్చాయి. పెళ్లెప్పుడు చేసుకుంటారన్న ప్రశ్నకు ముక్కు సూటిగా బదులిచ్చిన రెజీనా పెళ్లెప్పుడు చేసుకుంటావని తన తల్లే అడగదని, మీరెందుకు అడుగుతున్నారు? మీకెందుకు అంత అక్కర అని చెప్పింది. అంతే కాకుండా తనతో ఎవరైనా సంబంధం పెట్టుకుంటే వారికే కష్టం అనీ, అందుకే ఫ్రెండ్‌షిపే బెటర్ ఈజీగా ఉంటుందని చెప్పారు. దీంతో నెటిజన్లు ఈ అమ్మడిపై రకరకాల ట్రోల్స్ చేస్తున్నారు.అసలు జీవితంలో పెళ్లి చేసుకుంటారా? లేక అవివాహితగానే ఉండిపోతారా? అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

## హరిహర వీరమల్లు మూవీ థియేటర్‌లో అతడు రీరిలీజ్ ట్రైలర్



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు బర్త్ డే వస్తుందంటే ఎలాంటి హంగామా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. వారం ముందు నుండే అభిమానులు ఏర్పాట్లలో ఉంటారు. ఈ సారి మహేష్ బాబు బర్త్ డే సందర్భంగా మహేష్ బాబు నటించిన అతడు చిత్రం విడుదల చేయబోతున్నారు. ఆగస్టు 9 సూపర్ స్టార్ బర్త్ డే కావడంతో అభిమానులకు ఈ సినిమాతో మంచి వినోదం పంచేందుకు సిద్ధమయ్యారు. అయితే చిత్ర 4%ఖ% ట్రైలర్‌ని హరిహర వీరమల్లు మూవీ ఇంటర్వెల్ సమయంలో విడుదల చేయనున్నట్టు తెలుస్తుంది. దీంతో ఇద్దరు హీరోల అభిమానులకి పసందైన వినోదం అందనుంది. కాగా, హరిహర వీరమల్లు చిత్రం జూలై 24న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానున్న విషయం విదితమే. మరోవైపు మహేష్ బాబు పుట్టిన రోజు సందర్భంగా ప్రముఖ దర్శకుడు రాజమౌళి తమ సినిమాకు సంబంధించిన గ్లింప్స్ కూడా విడుదల చేయాలని సన్నాహాలు చేస్తున్నారు. ఈ గ్లింప్స్ విడుదలైతే, అభిమానుల ఆనందానికి హద్దులు ఉండవు. తొలిసారి మహేష్ బాబు పాన్ ఇండియా ప్రాజెక్ట్ చేస్తుండగా, ఈ చిత్రంపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే మూవీకి సంబంధించి రెండు షెడ్యూల్స్ పూర్తి చేశారు. త్వరలో చిత్ర బృందం కెన్యా షెడ్యూల్ ప్లాన్ చేసింది. ఈ షెడ్యూల్‌లో ప్రియాంక చోప్రా, మహేష్ బాబుతో పాటు ఇతర కీలక నటులపై సన్నివేశాలు చిత్రీకరించనున్నారు. అయితే మహేష్ బాబు పుట్టిన రోజు సెలెబ్రేషన్లు ఈ సారి ప్రత్యేకమైన రీతిలో జరుగనున్నాయి, దానికి తోడు మైత్రీ మూవీ మేకర్స్, ఇతర సినీ ప్రొడక్షన్ హౌజెస్ కూడా తమ కొత్త ప్రాజెక్టులకు సంబంధించిన అప్‌డేట్స్ ఇవ్వనున్నాయి. దాంతో ఫ్యాన్స్ అంతా మహేష్ బాబు అభిమానులు ఆగస్ట్ 9 ఎప్పుడు వస్తుందా అని ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులని పలకరించారు. ఈ చిత్రం ఓ మోస్తరు విజయం సాధించింది. ఇప్పుడు ఫ్యాన్స్ అంతా కూడా రాజమౌళి ప్రాజెక్ట్‌పైనే హోప్స్ పెట్టుకున్నారు. ఈ చిత్రంతో మహేష్ ఇమేజ్ హాలీవుడ్ స్థాయికి చేరుకోవాలని కోరుకుంటున్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,